


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 03 మంగళవారం | జూన్,2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 259

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur




# ఘనంగా రాష్ట్రావతరణ ఉత్సవాలు

- అధికార పార్టీ ఆధ్వర్యంలో ఉత్సవాలకు ఆత్మీయ ఆదరణ
- తెలంగాణ 12వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు
- తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు
- తెలంగాణ అమరవీరుల త్యాగాలకు నివాళి
- కలిసికట్టుగా సాగిన పోరాటం ఫలితమే తెలంగాణ
- కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు మొదలైనవారి సేవలకు అభినందన
- సామాజిక, ఆర్థిక అభివృద్ధిపై దృష్టి
- భవిష్యత్తు కార్యాచరణ కోసం కొత్త విధానాలు
- ప్రజా ప్రభుత్వంగా శాశ్వత అభివృద్ధికి సంకల్పం
- గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద సీఎం నివాళి

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్రావతరణ ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తోంది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని అధికార కాంగ్రెస్ పార్టీ. రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తయ్యాయి. నేడు 12వ వసంతంలోకి తెలంగాణ అడుగు పెట్టింది. ఈ సందర్భంగా ఈ ఉత్సవాలను అట్టహాసంగా జరుపుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రేవంత్ రెడ్డి.. తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ పోరాటంలో ప్రాణాలను అర్పించిన తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని అన్నారు. సుదీర్ఘ తెలంగాణ పోరాటంలో చురుగ్గా పాల్గొన్న కవులు,

# కృత్రిమ రక్తం రెడీ!

- కృత్రిమ రక్తాన్ని అభివృద్ధి చేసిన జపాన్
- కృత్రిమ రక్తాన్ని తయారు చేసే దిశగా ప్రయత్నాలు
- కృత్రిమ రక్తం దిశగా క్లినికల్ ట్రయల్స్
- సక్సెస్ అయితే కోట్లాది మంది ప్రాణాల్ని కాపాడే వీలు

2



టోక్యో-నవభూమిబ్యూరో
జపాన్ శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ..కృత్రిమ రక్తం మనిషి ఒంట్లో నీరు ఎంత అవసరమో.. రక్తం అవసరం కూడా అంతే. ప్రమాదం జరిగినా.. కీలకమైన సర్జరీ చేయాలన్నా సదరు పేషెంట్‌కు సూట్ అయ్యే రక్తం చాలా అవసరం. మనిషి ఒంట్లో నీరు ఎంత అవసరమో.. రక్తం అవసరం కూడా అంతే. ప్రమాదం జరిగినా.. కీలకమైన సర్జరీ చేయాలన్నా సదరు పేషెంట్‌కు సూట్ అయ్యే రక్తం చాలా అవసరం. ఒకవేళ సరిపోయే రక్తం అందుబాటులో లేకుంటే సదరు పేషెంట్ కు సూట్ అయ్యే బ్లడ్ ఉన్న ఆరోగ్యవంతుడైన మనిషి రక్తాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే రక్తాన్ని ప్రాణాధారంగా భావిస్తారు. అయితే.. అవసరమైన రక్తం దొరక్క కొన్ని సందర్భాల్లో ప్రాణాలు పోయే పరిస్థితి. ఈ ఇబ్బందికర పరిస్థితి ఎదురు కాకుండా.. 24 గంటలు అవసరమైన రక్తం అందుబాటులో ఉండేందుకు వీలుగా కృత్రిమ రక్తాన్ని తయారు చేసే దిశగా సైంటిస్టులు ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పరిశోధనలకు సంబంధించి జపాన్ శాస్త్రవేత్తలు అద్భుతాన్ని ఆవిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం కృత్రిమ రక్తం దిశగా క్లినికల్ ట్రయల్స్ జరుగుతున్నాయి. అవి కానీ సక్సెస్ అయితే..కోట్లాది మంది ప్రాణాల్ని కాపాడే వీలు ఉంటుంది. రోజులు గడిచే కొద్దీ బ్లడ్ అవసరాలు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. 2008 నాటి ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఒక్క భారతదేశంలోనే కోటి యూనిట్ల రక్తం. అయితే అందుబాటులో ఉన్నది 40 లక్షల యూనిట్లే. 2018 నాటి లెక్కల ప్రకారం అవసరమైన బ్లడ్ 2.65 కోట్ల యూనిట్లు. ఈ లెక్కన ఇప్పుడు ఈ డిమాండ్ ఇంకెంత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి వేళ.. కృత్రిమ రక్తం అవసరం పెరుగుతున్న పరిస్థితి. మొట్టమొదటి రక్త మార్పిడి 1665లో ఇంగ్లండ్ లో జరగ్గా..అది కుక్కల రక్తాన్ని కుక్కలకు వినియోగించారు. 1818లో బ్రిటిష్ వైద్యుడు జేమ్స్ బ్లండెల్ మనుషుల్లో రక్తమార్పిడిని విజయవంతంగా నిర్వమించారు. ఆ తర్వాత న్యూయార్క్ లో థియోడర్ గెయిలార్డ్ థామస్ అనే గైనిక్ వైద్యుడు రక్తానికి బదులుగా ఆవుపాలను వాడారు. 1875లో తన దగ్గరకు తీవ్ర రక్తస్రావంతో వచ్చిన మహిళకు 175 మిల్లీ లీటర్ల ఆవుపాలను ఎక్కించాడు. వారం

# మారనున్న మధ్యాహ్న భోజన పథకం రూపురేఖలు

- జూన్ 12 నుంచే..కొత్త విధానం అమలు
- రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలు, నాలుగు వేల
- సంక్షేమ హాస్టళ్లలో సన్న బియ్యంతో భోజనం
- మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

2





అమరావతి-నవభూమిబ్యూరో
ఏపీలో ప్రస్తుతం అమలవుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచేందుకు వీలుగా ప్రభుత్వం ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలు, నాలుగు వేల సంక్షేమ హాస్టళ్లలో ఈ నెల 12వ తేదీ నుంచే దీన్ని అమలు చేయబోతోంది. దీంతో పాటు రైతులకు కూడా మేలు చేసే విధంగా మరో నిర్ణయం కూడా తీసుకుంది. దీంతో మధ్యాహ్న భోజన పథకం రూపురేఖలు మారనున్నాయి. పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికాహార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. జూన్ 12వ తేదీ నుంచి స్కూళ్లు, హాస్టళ్లకు కలిపి మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. దీంతో మధ్యాహ్న భోజన పథకం అమలులో నాణ్యత పెరకబోతోంది. మరోవైపు స్కూల్స్, హాస్టళ్లకు సరఫరా చేసే బియ్యం విషయంలో ప్రభుత్వం

# రాములమ్మకు మంత్రి పదవిట!

- విజయశాంతికి సినిమా గ్లామర్‌తో పాటు
- బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళగా గుర్తింపు
- ఫైర్‌బ్రాండ్‌గా ఇమేజ్‌తో మంత్రి పదవి ఛాన్స్
- పార్టీ పరిశీలకురాలు మీనాక్షి నటరాజ్‌తో భేటీ
- మీనాక్షి ప్రతిపాదనతోనే రాములమ్మకు ఛాన్స్



హైదరాబాద్-నవభూమిబ్యూరో
మినిస్టర్ విజయశాంతి...చాన్స్ ఉందట ! ఇది సినిమా టైటిల్ కానే కాదు. తొందరలోనే తెలంగాణాలో మంత్రి అయ్యేందుకు రాములమ్మ చేస్తున్న ప్రయత్నాలలో ఒక ఆశాజనకమైన వాతావరణం నుంచి వస్తున్న వార్తగా చెబుతున్నారు.ఇది సినిమా టైటిల్ కానే కాదు. తొందరలోనే తెలంగాణాలో మంత్రి అయ్యేందుకు రాములమ్మ చేస్తున్న ప్రయత్నాల లో ఒక ఆశాజనకమైన వాతావరణం నుంచి వస్తున్న వార్తగా చెబుతున్నారు. ఎవరూ ఊహించని విధంగా ఎమ్మెల్సీ అయిన విజయశాంతి ఎందుకు మంత్రి కాదు అన్న చర్చ కూడా ఉంది. ఆమెకు కాంగ్రెస్ కేంద్ర పెద్దల మద్దతు ఉందని అంటున్నారు. సినిమా గ్లామర్ ఆమెకు ఉంది. అలాగే ఫైర్ బ్రాండ్ ఇమేజ్ ఉంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళగా గుర్తింపు ఉంది. దాంతో పాటు మహిళా కోటాలో పెద్దల సభలో చాన్స్ ఉందని అంటున్నారు. అందుకే రాములమ్మ తన వంతుగా ప్రయత్నాలు ముమ్మరం చేశారని అంటున్నారు. విజయశాంతి తాజాగా తెలంగాణా కాంగ్రెస్ ఇంచార్జి అయిన మీనాక్షి నటరాజన్ తో భేటీ అయ్యారు. తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఆమె మీనాక్షి నటరాజన్ ని కోరినట్లుగా ప్రచారం అయితే సాగుతోంది. పైగా బీసీ కోటాలో తనకు అవకాశం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేసుకున్నారని అంటున్నారు. ఇక మీనాక్షి నటరాజన్ వల్లనే విజయశాంతికి ఎమ్మెల్సీ పదవి వచ్చిందని అప్పట్లో ప్రచారం సాగింగి. కాంగ్రెస్ ని తెలంగాణాలో బలోపేతం చేయడం కోసం అన్ని వర్గాలను కలుపుకుని పోవాలని ఆమె కాంగ్రెస్ హై కమాండ్ కి చెప్పడమే కాదు సైలెంట్ గా ఉన్న విజయశాంతి లాంటి వారిని ఫోర్ ఫ్రంట్‌లోకి తెచ్చారు అని అంటున్నారు. అలా ఆమె ఎమ్మెల్సీ అయ్యారని చెబుతున్నారు. ఇపుడు మీనాక్షి నటరాజన్ కనుక తలచుకుంటే విజయశాంతి మినిస్టర్ అవుతారు అని అంటున్నారు. అతి తొందరలోనే వీలైతే ఈ వారంలోనే కేబినెట్ విస్తరణ ఉంటుందని

## మూడు దశల్లో బీహార్ ఎన్నికలు..?

ఈసీ నిర్ణయం

5

# మళ్లీ భగభగ

- మందగించిన నైరుతి, మళ్లీ భగభగ -
- ఈ జిల్లాల్లో మాత్రం..వేడి వాతావరణం.. తాజా హెచ్చరిక..!!
- జంగమహేశ్వరపురంలో 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు
- రాయలసీమలో ఉరుములు,మెరుపులు,పిడుగులతో వర్షాలు

2



అమరావతి-నవభూమిబ్యూరో
తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం నెలకొంది. ముందస్తుగానే వచ్చిన నైరుతి మందగిం చింది. నైరుతి రాకతో చల్లబడిన వాతావరణంలో మార్పు మొదలైంది. వరుసగా వర్షాలు కురిసిన జిల్లాల్లో తిరిగి వేడి పెరుగుతోంది. ఉక్కపోత కొనసాగుతోంది. రెండు రోజులుగా రుతుపవనాలు మందగించటంతో ఈ మార్పులు వచ్చినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని పలు జిల్లాలకు హెచ్చరిక చేసింది. నైరుతి రుతుపవనాల విస్తరణ తర్వాత రెండు, మూడు రోజులు కురిసిన వర్షాలు తగ్గుముఖం పట్టాయి. పడమర దిశ నుంచి పొడిగాలులు వీయడంతో ఒక్కసారిగా ఎండ, వేడి వాతావరణం పెరిగింది. పలుచోట్ల పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. జంగమహేశ్వరపురంలో 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడ ఉరుములు, పిడుగులతో వర్షాలు కురుస్తాయని, ఎండతీవ్రత కొనసాగుతుందని వాతావరణ నిపుణుడొకరు తెలిపారు. కాగా, సోమవారం అల్లూరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది అదే విధంగా విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఆదివారం

## తెలంగాణ ఆవిర్భావ వేళ

# 9 మందికి కోటి నజరానా

- సాహితీ, కళా రంగాల్లో విశేష సేవలందించిన వారికి పురస్కారాలు
- 9 మంది ప్రముఖులకు నగదు పురస్కారాలను అందించిన ప్రభుత్వం
- మహనీయులను గౌరవించుకోవడం మన బాధ్యత అన్న రేవంత్



హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పుర స్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సాహితీ, కళా రంగాల్లో విశేష సేవలందించిన తొమ్మిది మంది ప్రముఖులను ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వీరికి పురస్కారాలు అందజేశారు. ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున నగదు పురస్కారాలను అందించారుతెలంగాణ అస్తిత్వ పరిరక్షణలోనూ, సాంస్కృతిక వైభవ వ్యాప్తిలోనూ కీలక పాత్ర పోషించిన కవులు, కళాకారులు, సాహితీవేత్తలను గౌరవించే ఉద్దేశంతో ఈ పురస్కారాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎక్కా యాదగిరి, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరి స్వయంగా సీఎం చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. గోరటి వెంకన్న, గద్దర్, గూడ అంజయ్య, బండి యాదగిరిలకు చెందిన పురస్కారాలను వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ కీర్తిని నలుదిశలా వ్యాపింపజేసిన మహనీయులను గౌరవించుకోవడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.

# నీట్ పీజీ పరీక్ష వాయిదా

- సుప్రీం ఉత్తర్వుల ఎఫెక్ట్..!
- వైద్యశాస్త్ర పరీక్షల జాతీయ బోర్డు కీలక నిర్ణయం
- సింగిల్ షిఫ్ట్‌లోనే పరీక్ష నిర్వహించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఈ నిర్ణయం
- నీట్ పరీక్షల్లో అక్రమాలకు చెక్ పెట్టే యత్నం

2




న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో
దేశవ్యాప్తంగా వైద్య విద్యలో పీజీ ప్రవేశాల కోసం జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే ఈ ఏడాది నీట్ పీజీ పరీక్ష అనూహ్యంగా వాయిదా పడింది. ఈ మేరకు వైద్యశాస్త్ర పరీక్షల జాతీయ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పీజీ పరీక్ష వాయిదా వేయ డానికి గల కారణాలను కూడా బోర్డు వెల్లడించింది. సింగిల్ షిఫ్ట్‌లోనే పరీక్ష నిర్వహించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలే ఈ నిర్ణయానికి కారణమయ్యాయి. నీట్ పీజీ పరీక్ష జూన్ 15న జరగాల్సి ఉంది. అయితే ఎంబీబీఎస్‌తో పాటు డెంటల్ కోర్సుల్లో ప్రవేశాలకు రెండు షిఫ్ట్‌లకు బదులుగా ఒకే షిఫ్ట్ లో పరీక్ష నిర్వ హించాలని దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీం కోర్టు.. ఈ మేరకు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ రికు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సింగిల్ షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ సాధ్యం కాకపోవడంతో బోర్డు ఇవాళ కీలక నిర్ణయం ప్రకటించింది. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షల్లో అక్రమాలపై ఇప్పటికే విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పారదర్శకత ఉండాలంటే సింగిల్ షిఫ్ట్‌లో పరీక్షలు నిర్వహిచాలని సుప్రీంకోర్టు సూచించింది. అలాగే సురక్షితమైన పరీక్షా కేంద్రాల్ని కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నీట్ పీజీ పరీక్షను ఒకే షిఫ్ట్ లో నిర్వహిస్తామని బోర్డు ప్రకటించింది. ఇందుకు అనుగుణంగానే ఇవాళ పీజీ పరీక్షల్ని వాయిదా వేసింది. సుప్రీంకోర్టు నిర్ణయం అమలు చేయాలంటే

# 5న కోటి మొక్కలకు శ్రీకారం

- ఏపీలో కోటి మొక్కలు నాటే కార్యక్రమంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పిలుపు
- ప్రస్తుతం 30.5 శాతంగా ఉన్న పచ్చదనాన్ని ఏటా 1.5 శాతం పెంచాలని లక్ష్యం
- 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించాలని నిర్దేశం

2



అమరావతి-నవభూమిబ్యూరో
రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా, జూన్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తం గా కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు చురుగ్గా పాల్గొనాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలతో పాటు బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. "గత ఏడాది రాష్ట్రంలో పచ్చదనం 29 శాతం ఉండగా, ఈ ఏడాది అది 30.5 శాతానికి పెరిగింది. ఇది హర్షణీయం," అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంత

# నక్సల్స్ రహిత గ్రామంగా కెర్లపెండ

## 16 మంది నక్సలైట్లు లొంగుబాటు..

**సుక్మా-నవభూమి:** వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలో నక్సల్స్‌ను నిర్మూలించడాన్ని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోవడంతో వారి లొంగుబాట్లు కొనసాగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పోలీసుస్టేషన్‌లో 16 మంది నక్సలైట్లు సోమవారం నాడు లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్టు ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. వీరిలో తొమ్మిది మంది చింతలనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోకి వచ్చే కెర్లపెండ విలేజ్ పంచాయతీకి చెందిన వారు ఉన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలు, స్థానిక గిరిజనులపై అకృత్యాలకు విసిగిపోయి, ప్రభుత్వ పునరావాస విధానంతో జనజీవన స్రవంతిలో కలవాలని లొంగిపోయిన నక్సలైట్లు కోరుకున్నట్టు ఎస్పీ తెలిపారు.

**నక్సల్స్ రహిత గ్రామంగా కెర్లపెండ..**
పదహారు మంది నక్సలైట్లలో 9 మంది కెర్లపెండ గ్రామానికి

## నవ వార్త



## తెలంగాణలో రెండురోజులు తేలికపాటి వర్షాలు..!

హైదరాబాద్-నవభూమి:తెలంగాణలో రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. రాబోయే మూడురోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హమూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు వానలు పడుతాయని చెప్పింది.బనకచర్ల ప్రాజెక్టుపై పై ఏపీ దూకుడు.. ప్రాజెక్టుపై మరోసారి కేంద్రానికి పూర్తి ప్రతిపాదనలు



మంగళవారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది. ఆయా జిల్లాల్లో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయంటూ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో వికారాబాద్, యాదాద్రి భువనగిరి, జనగాం, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్‌లో అత్యధికంగా 2 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

## ప్రియుడి కోసం ఎంతకు తెగించింది



మెదక్ -నవభూమి:మెదక్ జిల్లాలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. అక్రమ సంబంధం పెట్టుకొని ఆ భార్య కట్టుకున్న భర్తనే కడతేర్చింజి. ప్రియుడితో కలిసి సుపారీ ఇచ్చి మరీ హత్య చేయించింది. అనంతరం ఏం తెలియనట్లు నాటకం ఆడింది. తన భర్త కనిపించటం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు.. భార్యను విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.ప్రస్తుత సమాజంలో మానవ సంబంధాలు నానాటికీ క్షీణిస్తున్నాయి. వివాహ బంధం పవిత్రతను విస్మరించి.. కొందరు పరాయి పురుషుడు, స్త్రీ మోజులో పడి దాంపత్య జీవితాలు నాషనం చేసుకుంటున్నారు. ఈ అక్రమ సంబంధాల కారణంగా కుటుంబాలను ఛిన్నాభిన్నం అవుతున్నాయి. ఇది కేవలం వారి వ్యక్తిగత జీవితాలపైనే కాకుండా.. వారి కుటుంబం, సమాజంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. అక్రమ సంబంధాలతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా.. మరికొందరు హత్యలు చేసేందుకు కూడా వెనకాడటం లేదు. తాజాగా మెదక్ జిల్లాలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రియుడి కోసం ఓ భార్య దారుణానికి ఒడిగట్టింది. కట్టుకున్న భర్తనే సుపారీ ఇచ్చి హత్య చేయించింది. ఆ తర్వాత ఏం తెలియనట్లు పోలీసులకు మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం షమ్నాపూర్ గ్రామానికి చెందిన శ్రీను, లత దంపతులు. లతకు అదే గ్రామానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం తెలియటంతో దంపతుల మధ్య పలుమార్లు గొడవలు జరిగాయి. గ్రామంలోని పెద్దలు పలుమార్లు పంచాయితీ నిర్వహించి లతను మందలించినప్పటికీ ఆమె తన ప్రవర్తన మార్చుకోలేదు. దీంతో ప్రియుడు మల్లేష్‌తో కలిసి భర్త శ్రీనును అడ్డు తొలగించాలని పథకం వేసింది. ఇదే గ్రామానికి చెందిన మలిశెట్టి మోహన్‌కు రూ. 50 వేలు ఇచ్చి భర్తను హత్య చేయాలని లత సుపారీ ఇచ్చింది.పథకం ప్రకారం.. గత ఈనెల 6న మోహన్ మద్యం తాగుదామని శ్రీనును అనంతసాగర్ గ్రామ శివారులోకి తీసుకెళ్లాడు. అక్కడ బీరు సీసాతో శ్రీను తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఆ తర్వాత ఏమీ తెలియనట్లు నటించిన లత.. తన భర్త కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. అనుమానంతో లతను నిలదీయగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తన ప్రియుడు మల్లేష్‌తో కలిసి హత్య చేసినట్లు లత నేరం అంగీకరించింది. దీంతో పోలీసులు లతను, ఆమె ప్రియుడు మల్లేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అక్రమ సంబంధాల వల్ల కుటుంబాలు ఎలా నాశనమవుతున్నాయో ఈ ఉదంతం మరోసారి స్పష్టం చేసింది.

## బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచింది



సిద్దిపేట-నవభూమి: బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇవాళ (జూన్2) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు మంత్రి పొన్నం ప్రభాకర్.

రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నాం: మంత్రి శ్రీధర్ బాబువిశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇవాళ(జూన్2) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టుబడులు సాధిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తేల్చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు.. హరీష్‌రావు షాకింగ్ కామెంట్స్



హైదరాబాద్-నవభూమి:బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు వార్తలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు స్పందించారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటుందని కొందరు అంటున్నారని.. కేసీఆర్ మొన్ననే కుండబద్దలు కొట్టినట్లు చెప్పారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఇవాళ(జూన్2) రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భగా మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. ఏ పార్టీతో తాము పొత్తు పెట్టుకోమని హరీష్‌రావు తేల్చిచెప్పారు.కేసీఆర్ నాయకత్వంలో ఒంటరిగానే బీఆర్ఎస్ పోటీ చేసి.. వంద సీట్లతో మళ్లీ అధికారంలోకి వస్తుందని హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్‌బుక్‌లో పేర్లు రాసుకుంటామని పోలీస్, ఇతర అధికారులను హెచ్చరించారు. జాగ్రత్త , రాబోయేది తమ ప్రభుత్వమేనని వార్నింగ్ ఇచ్చారు.

# గెట్ టు గెదర్ పార్టీలో విషాదం



సిద్దిపేట-నవభూమి: మనిషి జీవితం నిజంగా ఒక నీటి బుడగ లాంటిది. మృత్యువు ఏ రూపంలో, ఏ క్షణంలో వస్తుందో ఎవరూ ఊహించలేరు. అప్పటి వరకు నవ్వుతూ.. సరదాగా గడిపిన ఎందరో అనూహ్యంగా, అకాల మృత్యువు ఒడికి చేరుకున్న సందర్భాలు మన కళ్ళముందే కోకొల్లలు. నిన్నటి వరకు ఆటపాటలతో సందడిగా ఉన్న ఇంట్లో అకస్మాత్తుగా విషాదఛాయలు అలుముకుంటాయి. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేనివారు కూడా గుండెపోటుతోనో.. ఊహించని ప్రమాదాల తోనో హఠాత్తుగా కన్నుమూస్తున్నారు. తాజాగా.. ఆనందంగా గడపాల్సిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో విషాదం చోటు చేసుకుంది. కార్యక్రమానికి హాజరవుతూ ఓ ఉపాధ్యాయుడు రోడ్డు ప్రమాదంలో కన్నుమూశాడు.వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ దోమలగూడలో ఉన్న ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల (1991 బ్యాచ్) పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం కాలేజీ ప్రాంగణంలో జరిగింది. ఏపీ, తెలంగాణల నుంచి 70 మందికి పైగా వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు ఈ ఆత్మీయ కలయికకు హాజరయ్యారు. అయితే ఈ సమ్మేళనంలో పాల్గొనేందుకు వస్తున్న కరీంనగర్ జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు కడారి రవికుమార్ సిద్దిపేట సమీపంలోని కొమురవెల్లి వద్ద జరిగిన రోడ్డు యాక్సిడెంట్‌లో దురదృష్టవశాత్తు మృతి చెందారు. దీంతో ఆత్మీయ సమ్మేళనం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. ఆత్మీయ సమ్మేళనం కాస్తా.. రవికుమార్ సంతాప సభగా మారింది.తమతో పాటు చదువుకున్న పూర్వ విద్యార్థి రవికుమార్ మృతి వార్త వ్యాయామ ఉపాధ్యాయులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మృతిపట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కడారి రవికుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా, కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా, జిల్లా క్రీడల సమాఖ్య నిర్వహణ కార్యదర్శిగా క్రీడా రంగానికి అందించిన విశిష్ట సేవలను సహచరులు కొనియాడారు. ఆయన అంకితభావం, క్రీడాభివృద్ధి పట్ల నిబద్ధతను గుర్తు చేసుకొని కన్నీరు పెట్టున్నారు. రవికుమార్ మృతి పట్ల పలువురు సన్నిహితులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పీఎం కిసాన్ రైతులకు షాక్



హైదరాబాద్-నవభూమి:2018 డిసెంబరులో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా.. దేశవ్యాప్తంగా ఉన్న చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక చేయూత అందించడమే ప్రధాన లక్ష్యం. 2019 ఫిబ్రవరి 1వ తేదీలోపు భూమి పట్టా పొందిన రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఐదు ఎకరాల లోపు సాగు భూమి ఉన్న రైతు కుటుంబాలకు ప్రతి ఏటా రూ. 6,000 ఆర్థిక సహాయాన్ని మూడు విడతలుగా (ప్రతి విడతకు రూ. 2,000) కేంద్ర ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. ఇది రైతుల పంట పెట్టుబడి అవసరాలను కొంతమేర తీరుస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది. అయితే.. ఈ పథకం ప్రారంభమై ఆరేళ్ల దాటినా, కొత్త రైతులను నమోదు చేసుకునే అవకాశం లేకపోవడంతో.. భూమి పట్టా పొందిన వేలాది మంది రైతులు దీనికి దూరంగా ఉన్నారు. వెబ్‌సైట్లో కొత్త దరఖాస్తులను ఆహ్వానిస్తున్నా.. అధికారులు పట్టా పొందిన తేదీ కట్ ఆఫ్ తేదీ కంటే తర్వాత ఉందని వాటిని డిలీట్ చేస్తున్నారు. దీంతో కొత్త వారికి అవకాశం లేకుండా పోతోంది.దీనికి తోడు..పాత లబ్ధిదారులను జాబితా నుంచి తొలగించడం జరుగుతోంది. దీనికి ప్రధాన కారణాలు ఈ-కేవైసీ పూర్తి చేయకపోవడం.. బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం లేకపోవడం.. రేషన్ కార్డు ఆధారంగా ఒకే కుటుంబం నుంచి ఒకరినే పరిగణనలోకి తీసుకోవడం లాంటివి ఉన్నాయి. ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారిని కూడా ఈ పథకం నుంచి క్రమంగా తొలగిస్తున్నారు. ఈ నిబంధనల కారణంగా ప్రతి సంవత్సరం లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. లంచం ఇవ్వలేదని వడ్లు కొనట్లేదు.. చావే శరణ్యమంటూ మహిళా రైతు కన్నీరుమెదక్ జిల్లాలో.. 76 వ్యవసాయ క్లస్టర్లు ఉన్నాయి. వీటిలో సుమారు 2.80 లక్షల మంది రైతులు ఉన్నారు. పథకం ప్రారంభంలో జిల్లాలో 1.44 లక్షల మంది రైతులకు సహాయం అందగా... ప్రస్తుతం ఈ సంఖ్య 87 వేలకు చేరింది. అంటే.. సుమారు 57 వేల మంది లబ్ధిదారులను జాబితా నుంచి తొలగించారు. ఇలా కొత్త వారిని చేర్చడం లేదు.. ఉన్నవారికి ఆ పథకం నుంచి క్రమంగా దూరం చేస్తుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం అవకాశం కల్పిస్తే వెంటనే లబ్ధిదారుల నమోదుకు చర్యలు తీసుకుంటామని.. గ్రామాల్లో చాటింపులు వేయించి అర్హులైన వారి పేర్లను నమోదు చేయిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం పంట పెట్టుబడి సాయం పొందుతున్న లబ్ధిదారులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కూడా సూచించారు. కొత్త నమోదు ప్రక్రియ చేపడితే.. వేలాది మంది కొత్త పట్టాదారులకు ప్రయోజనం చేకూరడమే కాకుండా.. పథకం అసలు ఉద్దేశ్యం నెరవేరుతుందని అభిప్రాయపడ్డారు.

# కృత్రిమ రక్తం రెడీ!

(1వపేజీ తరువాయి)పాటు జ్వరం.. గుండె వేగంగా కొట్టుకోవటంలో సమస్యలు ఎదురైనా.. తర్వాత అవన్నీ సర్దుకున్నట్లుగా గుర్తించారు. 1880 వరకు రక్తానికి బదులుగా ఆవు.. మేకపాలు ఎక్కించటం అమెరికా అంతా ఉండేది. ఇటీవల కాలంలో అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతికతతో కృత్రిమ రక్తాన్ని ప్రయోగశాలల్లో డెవలప్ చేశారు. జపాన్ లోని నారా మెడికల్ వర్సిటీ ప్రొఫెసర్ హిరోమీ సకాయి ఈ ప్రాజెక్టుకు సంబంధించి కీలక భూమిక పోషించారు. వీరు చేస్తున్న పరిశోధన మానవాళికి బ్రేక్ త్రూగా భావిస్తున్నారు. పాడైన మనిషి రక్తాన్ని మంచి రక్తంగా అది కూడా కృత్రిమ రక్తాన్ని తయారు చేసేలా దీన్ని రూపొందించినట్లు చెబుతున్నారు. మనిషి రక్తంలోని హిమోగ్లోబిన్ ను వేరు చేసి.. దానిని ఎలాంటి వైరస్ లూ సోకేందుకు అవకాశం లేకుండా ప్రత్యేక షెల్ లో ఉంచి.. కొన్ని ప్రత్యేక పద్దతుల ద్వారా కృత్రిమ రక్తాన్ని తయారుచేశారు. ప్రస్తుతం ఈ ప్రయోగానికి సంబంధించి క్లినికల్ ట్రయల్స్ జరుగుతున్నాయి. వాలంటీర్లకు 100 నుంచి 400 మిల్లీ లీటర్ల కృత్రిమ రక్తాన్ని ఎక్కించి పరీక్షిస్తున్నారు. చువో వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ తెరియుకి కొమట్సు టీం.. ప్లాస్మాలోని అల్బుమిన్ తో దీన్ని రూపొందించారు. ఇది రక్తపోటును నియంత్రించేందుకు.. గుండెపోటు రాకుండా చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు చేస్తున్న క్లినికల్ ట్రయల్స్ సక్సెస్ అయితే.. 2030 నాటికి కృత్రిమ రక్తం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు. అదే జరిగితే.. మానవాళికి మరింత మేలు జరుగుతుందని చెప్పక తప్పదు.

### కాళేశ్వరంపై విజిలెన్స్ నివేదిక..

# వారిపై క్రిమినల్ చర్యలు..

హైదరాబాద్-నవభూమి: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగం నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్.. తన పూర్తి స్థాయి నివేదికను సోమవారం ప్రభుత్వానికి అందించింది. ఈ బ్యారేజ్ కుంగుబాటుకు కారణమైన ప్రాజెక్ట్ నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 17 మంది ఇరిగేషన్ అధికారులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సూచించింది. ఎల్ అండ్ టి సంస్థపై సైతం క్రిమినల్ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పష్టం చేసింది.

అలాగే ఈ నివేదికలో పలువురు ఈఎన్సీలతోపాటు ప్రస్తుత సీఈలు, ఎస్ఈల పేర్లను సైతం ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఇక 33 మంది ఇంజనీర్లపై పెనాల్టీ వేయాలని ఈ నివేదికలో సూచించింది. ఏడుగురు రిటైర్డ్ ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వీరంతా క్షేత్ర స్థాయిలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారని సదరు నివేదికలో విజిలెన్స్ పేర్కొంది.

బయటకు వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విజిలెన్స్ కమిషన్ రిపోర్ట్ ఇదే..

**విజిలెన్స్ నివేదికలో పలు కీలక అంశాలు**

మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి 57మంది అధికారులను బాధ్యులుగా విజిలెన్స్ తేల్చింది.

కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 17 మంది ఇరిగేషన్ అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పష్టం.

ఎల్ అండ్ డి సంస్థపై కూడా క్రిమినల్ చర్యలు చేపట్టాలని పేర్కొన్న విజిలెన్స్

విజిలెన్స్ రిపోర్ట్ లో పలువురు మాజీ ఈఎన్సిలు ప్రస్తుత సి.ఈలు, ఎస్.ఈల పేర్లు

33 మంది ఇంజనీర్లపై పెనాల్టీ వేయాలని సూచించిన విజిలెన్స్

7 మంది రిటైర్డ్ ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు

క్షేత్ర స్థాయిలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారని నివేదికలో స్పష్టం చేసిన విజిలెన్స్

మేడిగడ్డ కుంగడానికి ప్రభుత్వ ఖజానాకు భారీ ఆర్థిక నష్టాన్ని కలిగించిన 17 మంది అధికారులు, నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సూచన

ఐపీసీ సెక్షన్లు 120 (%డీ%), 336, 409, 418, 423, 426, 1988 ఆనకట్ట భద్రతా చట్టం, %ఖణఖూ% చట్టం, 1984 ప్రకారం వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రిపోర్ట్, విజిలెన్స్ క్రిమినల్ చర్యలకు సిఫార్సు చేసిన అధికారుల జాబితా

1. శ్రీ చీటి మురళీధర్, ఇంజనీర్-ఇన్-చీఫ్ (జనరల్) (రిటైర్డ్)
2. భూపతిరాజు నాగేంద్ర రావు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఆపరేషన్స్ %ఒ% మెయింటెనెన్స్), ఇరిగేషన్ %ఒ% కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, జలసౌధ, ఎర్రం-మంజిల్, హైదరాబాద్ .
3. తోడుపునూరి శ్రీనివాస్, చీఫ్ ఇంజనీర్, ఇరిగేషన్ ఆదిలాబాద్, గతంలో చీఫ్ ఇంజనీర్, సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్, తెలంగాణ
4. ఫణిభూషణ్ శర్మ, డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్స్, తెలంగాణ, హైదరాబాద్
5. మొహమ్మద్. అజ్మల్ ఖాన్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, ఇంజనీర్-ఇన్-చీఫ్ (జనరల్), డిపార్ట్‌మెంట్
6. శ్రీ ఎన్.వెంకటేశ్వర్లు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (రిటైర్డ్), కాళేశ్వరం ప్రాజెక్ట్ (రిటైర్డ్)
7. కొట్టే సుధాకర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ (ఇరిగేషన్), జగిత్యాల రామగుండం
8. బి.వెంకట రమణా రెడ్డి, గతంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-1, మహదేవ్‌పూర్, సూపరింటెండింగ్ ఇంజనీర్, రామగుండం, ప్రస్తుతం చీఫ్ ఇంజనీర్, మహబూబ్‌నగర్‌గా పని చేస్తున్నారు.
9. సర్దార్ ఓంకార్ సింగ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నీటిపారుదల డివిజన్ రామగుండం, గతంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-1, మహదేవ్‌పూర్
10. చి. తిరుపతిరావు, గతంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేశారు, కాళేశ్వరం ప్రాజెక్ట్ డివిజన్ నెం.1, మహదేవ్‌పూర్ (ప్రస్తుతం ఇరిగేషన్ డివిజన్ నెం.1లో ఉంది). ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మహాదేవ్‌పూర్‌లో ఇరిగేషన్ డివిజన్ నెం.1, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు (స్ల.నం.12).
11. బి.వెంకటేశ్వరి, చీఫ్ ఇంజనీర్, క్వాలిటీ కంట్రోల్ ఇన్‌స్పెక్షన్ (రిటైర్డ్), ఐసిఐడి డిపార్ట్‌మెంట్, తెలంగాణ (స్ల.నం.26)

## మారనున్న మధ్యాహ్న భోజన పథకం రూపురేఖలు

(1వపేజీ తరువాయి) మరో నిర్ణయం కూడా తీసుకుంది. ఏ రైతు అయితే ఈ బియ్యం పండించారో, ఆయన చేతుల మీదుగానే పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ కు బియ్యం పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. తద్వారా రైతులకి గౌరవం కల్పిస్తామన్నారు. దేశానికి వెన్నెముక రైతు అని, రైతు లేనిదే రాష్ట్రం లేదని, అటువంటి రైతాంగానికి అండగా నిలబడటం ప్రభుత్వంగా తమ బాధ్యతని తెలిపారు. మరోవైపు కూటమి విజయానికి ఏడాది పూర్తవుతున్న తరుణంలో ఈ నెల 4వ తేదీన జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సుపరిపాలనకు ఏడాది పేరుతో ఉదయం మహిళలు రంగవల్లులు వేసి కూటమి విజయాన్ని పండగలా చేసుకుంటారన్నారు. పీడ విరగడై ఏడాది పేరుతో యువత సాయంత్రం దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చి పండగ చేసుకుంటారన్నారు. ఈ పోస్టర్ ను నాదెండ్ల మనోహర్ విడుదల చేశారు.

## మళ్లీ భగభగ

(1వపేజీ తరువాయి)అలాగే విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. అటు తెలంగాణలోనూ సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం గరిష్టంగా నల్గొండలో 39.5 డిగ్రీలు, కనిష్టంగా మహబూబ్‌నగర్‌లో 33.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. భిన్నమైన వాతావరణ పరిస్థితుల వేళ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వేడి, ఉక్కపోత పెరగటం తో మళ్లీ వేసవి ఇబ్బందులు కనిపిస్తున్నాయి.

## 5న కోటి మొక్కలకు శ్రీకారం

(1వపేజీ తరువాయి)విస్తరణతో కలిపి 2033 నాటికి పచ్చదనాన్ని 37 శాతానికి, 2047 నాటికి 50 శాతానికి చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి ఏటా కనీసం 1.5 శాతం మేర పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలని, అప్పుడే రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో కళకళలాడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

సీఆర్డీఏ పరిధిలోని అటవీ ప్రాంతంతో సహా మొత్తం పచ్చదనంపై శాటిలైట్ల సహాయంతో స్పష్టమైన సమాచారం సేకరించాలని, నాటిన ప్రతీ మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు, అవసరమైతే సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం తీసుకునేలా ఒక విధానాన్ని రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను జపాన్ మియావకీ పద్ధతిలో అభివృద్ధి చేసి, రాబోయే మూడేళ్లలో స్పష్టమైన ఫలితాలు కనిపించాలని చంద్రబాబు అధికారులకు తెలిపారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## రాములమ్మకు మంత్రి పదవిట!

(1వపేజీ తరువాయి)అంటున్నారు కనీసంగా నలుగురు లేదా అయిదుగురుకి చాన్స్ ఉందని అంటున్నారు. మహిళలకు అవకాశం తప్పకుండా ఉంటుందని చెబుతున్నారు. అంతే కాదు రేవంత్ రెడ్డి ప్రస్తుతం కేబినెట్ లో ఇక మహిళా ఫైర్ బ్రాండ్ కి పదవీ గండం తప్పదని అంటున్నారు. ఆమె ప్లేస్ లో విజయశాంతికి అవకాశం ఇస్తారని అంటున్నారు. పార్టీకి ప్రభుత్వానికి గ్రామర్ తో పాటు గ్రామర్ కూడా ఉండాలని అంతా భావిస్తున్నారు. మరో వైపు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరలో ఉన్నాయి. వాటిలో మంచి గెలుపు చూపించాల్సి ఉంది. కాంగ్రెస్ లో వర్గ పోరు లేకుండా అంతా కలసికట్టుగా పనిచేస్తే విజయాలు సాధ్యం అని అంటున్నారు. ఇక విజయశాంతి తో పాటు సామాజిక సమీకరణలలో భాగంగా మరికొందరు సీనియర్లకు మంత్రులుగా చాన్స్ ఇవ్వాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఏది ఏమైనా రాములమ్మ లక్ ఎలా ఉందో అన్నది కొద్ది రోజులలోనే తేలుతుందని అంటున్నారు.

## నీట్ పీజీ పరీక్ష వాయిదా

(1వపేజీ తరువాయి)పలు సర్దుబాట్లు చేయాల్సి ఉంటుందని బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో ముఖ్యంగా పరీక్షా కేంద్రాల సంఖ్యను పెంచడం, అభ్యర్థులందరికీ ఒకేసారి వసతి కల్పించడానికి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వంటి అంశాలున్నట్లు పేర్కొంది. కాబట్టి ఆ మేరకు ఏర్పాట్లు చేసుకునేందుకు వీలుగా పరీక్షలు వాయిదా వేసినట్లు తెలిపింది. త్వరలోనే నీట్ పీజీ పరీక్షల కొత్త తేదీ వెల్లడిస్తామని పేర్కొంది.

## నక్సల్స్ రహిత గ్రామంగా కెర్లపెండ

(1వపేజీ తరువాయి)చెందినవారే కావడంతో ఆగ్రామం నక్సల్స్ రహిత గ్రామంగా మారినట్టు అధికారులు తెలిపారు. ప్రభుత్వ స్కీమ్ ప్రకారం కోటి రూపాయలతో ఈ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నియద్ నల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) పథకం పట్ల వీరంతా ఆకర్షితులయినట్టు చెబుతున్నారు. లొంగిపోయిన వారిలో రీటా అలియాస్ దోడి సుక్కి (36) అనే మహిళ మావోయిస్ట్ సెంట్రల్ రీజనల్ కమిటీ (సీఆర్ఎస్)లో చురుకుగా వ్యవహరిస్తోంది. రాహుల్ పునెం (18) పీఎల్‌జీఏ సభ్యుడిగా ఉన్నారు. వీరి ఒక్కొక్కరిపై రూ.8లక్షల రివార్డు ఉంది. మరొకరిపై రూ.3లక్షలు, ముగ్గురిపై రూ.2లక్షల చొప్పున రివార్డు ఉంది. కాగా, గత ఏప్రిల్‌లో బడేసట్టి గ్రామాన్ని నక్సల్స్ రహిత గ్రామంగా ప్రకటించారు.

## మిస్ వరల్డ్ విజేతలకు గవర్నర్ తేనీటి విందు

(1వపేజీ తరువాయి)మిస్ వరల్డ్ విజేతలకు రాజ్ భవన్‌లో తెలంగాణ గవర్నర్ విష్ణు దేవ్ శర్మ తేనీటి విందు ఇస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్‌తో పాటు..పలువురు మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, డీజీపీ జితేందర్, పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ మంగళవారం 03 । జూన్ । 2025



## ప్రచారం కాదు, శత్రువుపై దృష్టిపెట్టండి.. మోదీకి ఖర్గే సలహా



**బెంగళూరు-నవభూమి:** ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభల్లో చేస్తున్న ప్రసంగాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారాలకు ప్రధాని దూరంగా ఉంటూ శత్రువుపై దృష్టిసారించాలని సూచించారు.బెంగ ళూరులో ఆదివారంనాడు మీడియాతో ఖర్గే మాట్లాడుతూ, ఆయన (మోదీ) ఇచ్చే ప్రతి ప్రకటనకు తాను స్పందించాలని అనుకోవడం లేదని చెప్పారు. అయితే ఇటీవల ఆయన ఇస్తున్న బహిరంగ ప్రకటనలు, రాజకీయాల కార్యకాలాపాలను దృష్టిలో ఉంచుకుని తాను ఒక సూచన చేస్తున్నానని అన్నారు. ప్రస్తుతానికి కొంతకాలం ఆయన ఎన్నికల ప్రచారాలకు దూరంగా ఉంటూ దేశంపై దృష్టి సారించాలని అన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చామంటూ గతంలో చెప్పిన ప్రధాని మోదీ ఇప్పుడు అంతా తానే చేశానని చెప్పుకోవడం ఏమిటిని ప్రశ్నించారు. సొంత గొప్పలు చెప్పుకోవడం మంచిది కాదన్నారు. దానికి బదులుగా శత్రువుపై దృష్టి సారించాలని సూచించారు. సాయుధ బలగాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఖర్గే చెప్పారు.ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన తాజా పరిణామాలపై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రతినిధి బృందం కన్సల్టేషన్స్ కోసం విదేశాలకు వెళ్లిందని చెప్పారు. వాళ్లు వచ్చేంత వరకూ ఆ వివరాలు మాట్లాడటం సరికాదని అన్నారు.

## జనన-మరణాల నమోదు ఎందుకు అవసరం?

జనన మరణాల నమోదు అనేది ఒక ఫార్మాలిటీ కాదు ఇ అది ప్రతి పౌరుని గుర్తింపు, భవిష్యత్ హక్కులకూ ఆధారం. తెలంగాణ సహా దేశమంతా ఈ ప్రక్రియను పూర్తిస్థాయిలో నిర్వర్తించేందుకు సమగ్ర చొరవ అవసరం. ప్రభుత్వ యంత్రాంగంతో పాటు, పౌరులు కూడా తమ బాధ్యతను గుర్తించి, ప్రతీ జనన-మరణాన్ని సమయానికి రిజిస్టర్ చేయించాల్సిన అవసరం ఉంది.

ఇటీవల ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం తహశీల్దార్, దొడ్డవరం గ్రామ రెవెన్యూ అధికారి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. దీనికి కారణం... ఫిర్యాదుదారు భార్య ఆరు నెలల క్రితం హైదరాబాద్‌లో ఒక ఆసుపత్రిలో బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించడంతో ఆమె మరణ ధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు చేయగా రెవెన్యూ అధికారులు లంచం డిమాండ్ చేశారు. జనన, మరణాల నమోదు చట్టం ప్రకారం దేశంలో జరిగిన అన్ని జనన, మరణాలు తప్పక నమోదు కావాలి. బ్రిటీష్ కాలంలో వీటిని గ్రామ మునసబు నమోదు చేసేవారు. చిన్న గ్రామాలు మినహా మేజర్ పంచాయితీలు, మున్సిపాలిటీల్లో జనన, మరణాలను పంచాయితీ, మున్సిపల్ అధికారులు వారి పరిధిలో నమోదు చేస్తారు. 2001 నుంచి చిన్న గ్రామాల్లో కూడా జనన, మరణాల నమోదును రెవెన్యూ శాఖ నుంచి తప్పించి, పంచాయితీలకు అప్పగించారు. ప్రస్తుతం జనన, మరణాలు పంచాయితీ కార్యదర్శి చేస్తున్నారు. పిల్లలు బడిలో చేరినపుడు, ఉద్యోగాలు, పాస్‌పోర్టుల కోసం జనన ధృవపత్రాలు అత్యవసరం. అలాగే వారసత్వపు ఆస్తి హక్కులు, బ్యాంకు లావాదేవీలకు మరణ ధృవపత్రం అత్యవసరం. వీటిని సకాలంలో నమోదు చేయించుకోకపోతే, వారసులు ఆ ధృవపత్రాలు పొందడానికి భగీరథ ప్రయత్నం చేయాల్సిందే. జనన, మరణాలు చట్ట ప్రకారం వీటిని 10 రోజుల్లో తప్పక నమోదు చేయించాలి. లేటు ఫీజుతో సంవత్సరం లోపు అయితే ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి సర్టిఫికెట్‌తో తహశీల్దార్ (ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ హోదాలో) నమోదుకు ఉత్తర్వులు ఇస్తారు. సంవత్సరం దాటిన జనన, మరణాల నమోదు విషయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ హోదాలో) విచారణ చేసి, నమోదుకు ఉత్తర్వులు ఇస్తారు. వాటిని అనుసరించి, సంబంధిత పంచాయితీలు/మున్సిపాలిటీల్లో ఆలస్యం నమోదు చేసి, ధృవపత్రం జారీ చేస్తారు.

జననం జరిగినపుడు బిడ్డకు పేరు పెట్టడం మనదేశంలో ఆచారం కాదు. కొన్నాళ్ల తరువాత మంచి రోజున ఒక కార్యక్రమం జరిపి, పేర్లు పెడతారు. అప్పుడు ఆ పేరును సంబంధిత పంచాయితీ/మున్సిపల్ అధికారులకు తెలియపరచాలి. అదే అమెరికా వంటి దేశాల్లో అయితే బిడ్డ పుట్టిన గంటలోపు అధికారులు పేరుతో సహా నమోదు చేస్తారు. ఒక్కోసారి ప్రయాణంలో ఉండగా గర్భిణీకి పురిటి నొప్పులు వస్తే బస్సును పక్కకు ఆపి ఆమెకు ప్రసవం చేయించినట్లు వార్తల్లో చూస్తుంటాం. అటువంటప్పుడు బస్సును ఎక్కడైతే ప్రసవం కోసం ఆపారో ఆ గ్రామంలోనే జననాన్ని నమోదు చేయాలి. జనన, మరణాలు సంభవించిన గ్రామ/మున్సిపాలిటీ పరిధిలోనే నమోదు కావాలి. కానీ చాలా సందర్భాల్లో పట్టణంలో ఆసుపత్రిలో జన్మించినా, స్వగ్రామంలోనే నమోదు చేయిస్తుంటారు. పట్టణాల్లో ఆసుపత్రిలో మరణించినా గ్రామానికి తీసుకొచ్చి దహన కార్యక్రమాలు జరిపి, శాశ్వత గ్రామ నివాసి కాబట్టి, పంచాయతీ అధికారులపై ఒత్తిడి చేసి, అక్కడే నమోదు చేయిస్తూ ఉంటారు. అది చాలా తప్పు. ఆసుపత్రిలో జనన, మరణాలు జరిగినపుడు ఆ యాజమాన్యం రెండురోజుల్లో సంబంధిత పంచాయితీ/మున్సిపల్ అధికారులకు తెలియపరచాలి. అలాగే ఆ వివరాలను తప్పులేకుండా పంపాలి. కానీ ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఆ జనన, మరణాల వివరాలను సక్రమంగా పంపడం లేదు. ఆన్‌లైన్ సదుపాయాలు వచ్చినా నిర్లక్ష్యం వహిస్తునే ఉన్నారు. అలాగే వ్యక్తులు కూడా తమ కుటుంబంలో జనన, మరణాలు జరిగినపుడు ఆ వివరాలను తప్పులు లేకుండా ఇవ్వడం వల్ల భవిష్యత్‌లో ఏ విధమైన సమస్య లేకుండా ధృవీకరణ పత్రాలు పొందగలుగుతారు. ఇప్పుడు లంచం తీసుకుంటూ దొరికిన తహశీల్దారు ఎక్కడో హైదరాబాద్‌లో జరిగిన మరణాన్ని వారి స్వగ్రామంలో నమోదు చేయడం తప్పు, చట్టరీత్యా నేరం. హైదరాబాదులో వైద్యం అందించిన ఆసుపత్రి వారు ఆ నమోదును అక్కడి మున్సిపల్ అధికారులకు తెలియపరచకపోవడం చట్టపరంగా కూడా శిక్షార్హమే. ఆసుపత్రి యాజమాన్యం లేటుగానైనా హైదరాబాద్ మున్సిపల్ అధికారులకు ఆమె చనిపోయిన వాస్తవ తేదీని పేర్కొంటూ నివేదిక పంపాలి. భారతదేశంలో జనన, మరణాలు సకాలంలో నమోదు కానందున సంబంధీకులు చాలా కష్టనష్టాలకు లోనవుతున్నారు. గిరిజన ప్రాంతాల ప్రజలయితే తమ బిడ్డల జనన ధృవపత్రాలు లేక చదువులు మధ్యలోనే ఆపేసే పరిస్థితి. గిరిజన సమీకృతాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు మరింత శ్రద్ధ తీసుకోవాలి. అలాగే ఈ జనన, మరణాల నమోదు గురించి మహిళా సంఘాలు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎన్‌ఆర్జీఎస్ కూలీలకు, గ్రామపంచాయితీ సభ్యులకు ప్రభుత్వాలు విస్తృత అవగాహన కల్పించాలి. వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులకు కళాశాలలో ఉండగానే వీటిపై స్పష్టమైన అవగాహన కల్పించాలి. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కూడా తమ సభ్యులకు జనన, మరణాల నమోదు నైతిక, చట్టపరమైన బాధ్యత అని తెలియజేయాలి. అప్పుడే ఈ గడ్డమీద జరిగిన ప్రతీ జననం, మరణం సక్రమంగా నమోదవుతాయి. తద్వారా జనన, మరణ ధృవపత్రాలు తప్పులు లేకుండా సకాలంలో ప్రజలు పొందగలుగుతారు.

# మేఘా వేమూరి బహిష్కరణ అప్రజాస్వామికం





అమెరికాలోని ప్రతిష్టాత్మక మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) లోఅభ్యసించిన భారత సంతతి విద్యార్థిని మేఘా వేమూరి గత నెల 29 నాడు 'గ్రాడ్యుయేషన్‌డే' సందర్భంగా ప్రసంగిస్తూ ప్రధానంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధ చర్యలను'నరమేధం'గా పేర్కొనడం తద్వారా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించారు. ఈ రకంగాపాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణ కాండను విమర్శిస్తూ ప్రసంగిస్తూ పాలస్తీనాకుఅండగా నిలిచిన మేఘా వేమూరిని అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీ (ఎం.ఐ.టి) గ్రాడ్యుయేషన్ వేడుకల నుండి బహిష్కరించినట్లు ఆ యూనివర్సిటీవైస్ ఛాన్సలర్ మెలిసా నోబెల్స్ ప్రకటించి ఆమెతో పాటు ఆమె తల్లితండ్రులను సైతంక్యాంపస్ నుండి బయటకు పంపించడం అప్రజాస్వామికం. నిజానికి అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా వెలుగొందుతున్న అమెరికాలో ఈ తరహా ఘటన చోటుచేసుకో వడం'అప్రజా స్వామ్యానికి నిదర్శనంగా నిలిచింది' అని చెప్పవచ్చు. నిజానికి 'ప్రజాస్వామిక దేశంఅని గొప్పగా చెప్పుకునే అమెరికా దేశం చరిత్ర మొత్తం అప్రజాస్వామిక మయం' అనిచెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.గాజాలో ఒకపక్క ఇజ్రాయిల్ భీకర యుద్ధాన్ని కొనసాగిస్తున్న తరుణంలోను మరియుఅదే సమయంలో మరోపక్క విశ్వవిద్యాలయాల సంబంధాల గురించి అమెరికాలోనికళాశాల క్యాంపస్‌లలో నిరసనలు పెల్లుబిక్కుతున్న తరుణంలోను మసాచుసెట్స్ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) వేదిక నుండి భారతీయ - అమెరికన్ విద్యార్థిని మేఘా వేమూరి చేసిన ఇజ్రాయెల్ - పాలస్తీనా సంఘర్షణపై బలమైన రాజకీయవిమర్శనాత్మకమైన వ్యాఖ్యలు చేయడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించడమేకాకుండా విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. ఈ తరుణంలో మేఘా వేమూరి చూపినధైర్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజానీకం ప్రశంసిస్తూనే ఉన్నారు.మేఘా వేమూరి తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు. అయితే ఆమె జార్జియా (అమెరికా) లోని ఆల్ఫారెట్టాలో పుట్టి పెరిగారు. ఆమె 2021 లో ఆల్ఫారెట్ట హై స్కూల్‌నుండి పట్టభద్రురాలయ్యారు. అదే సంవత్సరం ఆమె మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీ (ఎం.ఐ.టి) లో చేరి కంప్యూటర్ సైన్స్, న్యూరోసైన్స్ మరియు భాషాశాస్త్రంలోట్రిపుల్ మేజర్‌తో తన అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీని పూర్తి చేశారు. గ్రాడ్యుయేటింగ్ క్లాస్‌అధ్యక్షురాలిగాను ఆమె కొనసాగుతున్నారు. మెక్‌గోవర్న్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ బ్రెయిన్‌రీసెర్చ్‌లో రీసెర్చ్ అసిస్టెంట్‌గాను ఆమె వ్యవహరించారు. మేఘా వేమూరి 2021 లోనేషనల్ మెరిట్ స్కాలర్ అవార్డు పొందారు. తన విద్యా విజయాలకు మించి విప్లవాత్మక ఆలోచనలకు వేదికను అందించాలనే లక్ష్యంతో ఉన్న ఆమె మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) విద్యార్థి బృందం అయిన రిటర్న్ రెవల్యూషన్ లోనుసభ్యురాలుగా ఉన్నారు.ఇటీవలి కాలంలో పాలస్తీనా అనుకూల మరియు ఇజ్రాయిల్ వ్యతిరేక నిరసనలుతీవ్రతరం అవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే మేఘా వేమూరి 'స్వేచ్ఛా పాలస్తీనా' కోసం గళమెత్తారు. పాలస్తీనా సంఘీభావానికి ప్రతీకగా మేఘా వేమూరి ఎరుపు కెఫియే (హిజాబ్ వంటిది ) ధరించి గ్రాడ్యుయేషన్ వేడుకలో పాల్గొన్నారు. ఆమె ప్రసంగ వీడియోసోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయింది. ఈ రకంగా ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా మేఘా వేమూరి చేసిన విమర్శలను కొందరు వ్యతిరేకించారు. అయితే మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) గ్రాడ్యుయేషన్ వేడుకను రాజకీయ మైదానంగాఆమె ఉపయోగిం చారని మరికొందరు అభ్యంతరాలు వ్యక్తీకరిం చారు.మేఘా వేమూరి తన ప్రసంగంలో పాలస్తీనియన్లకు బలంగా సంఘీభావాన్నిప్రకటించారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడికి అమెరికా మాత్రమే కారణం కాదు.మన యూనివర్సిటీ కూడా సహాయం చేస్తూ ప్రోత్సహిస్తూనే ఉంది. కాని ఇది సరైన విధానంఏమాత్రం కాదు' అని మేఘా వేమూరి తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయిల్ తో తమ వర్సిటీచేసుకున్న ఒప్పందాలను ఆమె అంతే తీవ్రంగా వ్యతిరేకించారు. ఇజ్రాయెల్ పాలస్తీనానుభూమి నుండి పూర్తిగా తుడిచిపెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఆ ప్రయత్నాలలోమసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) భాగం కావడం సిగ్గుచేటు. అలాగేఇజ్రాయెల్ సైనిక సంస్థలతో రీసెర్చ్ సంబంధాలను కొనసాగిస్తుంది. ఇది గాజాలో జరుగుతున్న హింసకు సహాయం చేస్తుందని ఆమె ఘాటుగా విమర్శించారు.మసాచుసెట్స్ వర్సిటీ విద్యార్థులు అటువంటి హింసాకాండను ఎటువంటి పరిస్థితుల్లోనూసహించే ప్రసక్తే లేదు. జాతి విధ్వంసాన్ని అసలే హర్షించరు. అలాంటి జాతి విధ్వంసక ఇజ్రాయెల్ సైన్యంతో సంబంధాలను తెంచుకోవాలి' అని ఆమె స్పష్టంగా పేర్కొనడంగమనార్హం.గాజాలో శాశ్వత కాల్పుల విరమణకు మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎం.ఐ.టి) విద్యార్థులు పిలుపు ఇవ్వడం శుభపరిణామం. ఈ ఈ క్రమంలోనే విద్యార్థులు శాంతికోసం ముందుకు సాగడం గమనార్హం. 'మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) యాజమాన్యం ప్రో-పాలస్తీనా ఉద్యమకారులను బెదిరింపులు, భయపెట్టడం, అణచివేతల ద్వారా అడ్డుకుంటూనే ఉంది. అయినను వారు వెనకడుగు వేయడం లేదు.ఇజ్రాయెల్ దాడిలో పాలస్తీనా ఒక రకంగా నాశనం అయిపోయింది. అక్కడి ప్రజలు బాంబుదాడులతో, ఆకలి కొరతతో చనిపోతూ ఉన్నారు. మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి జీవితాలను మరింతగా ముందుకు కొనసాగిస్తున్నాము. మా జీవితాలను శాస్త్రవేత్తలుగా,ఇంజనీర్లు గాను, విద్యావేత్తలు గాను, నాయకులు గాను తీర్చిదిద్దుకుటున్నాం. కానిగాజాలో ఇప్పుడు ఒక్క విశ్వవిద్యాలయం కూడా మిగలలేదు. అందువలన పూర్వవిద్యార్థులుగా ఇజ్రాయిల్ తో సంబంధాలను తెంచుకోవాలి అని వర్సిటీని డిమాండ్ చేస్తూనేఉంటాము' అని మేఘా వేమూరి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ అధికారుల నుండి బెదిరింపులు మరియు అణచివేతలనుఎదుర్కొంటున్నప్పటికీ 'విద్యార్థులు పాలస్తీనాకు మద్దతుగా నిలబడడం నూతన సమాజనిర్మాణానికి బాటలు వేయనుంది' అని నిర్దిష్టంగా చెప్పవచ్చు. 'అమెరికాలోని చాలా మంది విద్యార్థుల హృదయాలలో భయాందోళనలు గూడుకట్టుకుని ఉండేవి. మీరు ఇంతకుముందు భయం అనే అడ్డంకిని ఎదుర్కొన్నారు. సరైన దాని కోసం నిలబడటానికి మీరుదానిని ఇంధనంగా మార్చారు. ఒక జాతి విధ్వంసాన్ని ప్రజలు ఏమాత్రం సహించలేరు.మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) స్వేచ్ఛా పాలస్తీనానుకోరుకుంటుందని మీరు ప్రపంచానికి చూపించారు' అని మేఘా వేమూరి విద్యార్థులనుఉద్దేశించి ప్రసంగించడం నిజంగా అద్భుతం. అంతిమంగా మేఘా వేమూరిఅమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) గ్రాడ్యుయేషన్ డేసందర్భంగా 'స్వేచ్ఛా పాలస్తీనా కోసం చేసిన ప్రసంగం ప్రపంచ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది' అని సగర్వంగా చెప్పవచ్చు.

- జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690

# మహోద్యమ విజయం



జూన్ 2వ తేదీ... ఇది కేవలం క్యాలెండర్లో కనిపించే ఒక తేదీ మాత్రమే కాదు. ఇది కోట్లాది తెలంగాణవాసుల ఆత్మగౌరవానికి, ఆత్మబలానికి, తమ స్వీయభావానికి నిలువెత్తు ప్రతీక. ఈ రోజు, ఎన్నో త్యాగాలు, అనేక పోరాటాల, ఆకాంక్షల, ఆశల చరమగీతంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించింది.తెలంగాణ ఉద్యమం దేశ చరిత్రలో ఒక విశిష్ట ఘట్టం. ఉద్యమ గర్జనలతో, చీమల దండులా కదిలిన జనం "జై తెలంగాణ" అంటూ నినాదాలు చేస్తూ నడకలు సాగించారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు ఒక్కొక్కరూ ఒక యోధులుగా మారారు. ఇది ఒక రాష్ట్రం కోసం సాగిన సమరమే కాదుబీ ఇది ఒక భావం కోసం పోరాటం.

ఈ మహెూద్యమానికి దిశానిర్దేశం చేసిన నాయకత్వం కేసీఆర్ గారిది. ఉద్యమ రాజకీయాన్ని ప్రజల ఊపిరిగా మలిచిన ఆయన, టీఆర్ఎస్ పార్టీని ఆధారంగా తీసుకుని తెలంగాణకు స్వపరిపాలన సాధించారు. ఇది రాజకీయంగా కాదు ప్రజల మానసిక వికాసానికి, భౌగోళిక హక్కులకు, ఆర్థిక స్వావలంబనకు లభించిన గొప్ప గెలుపు.

జూన్ 2వ తేదీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని నూతనంగా నిర్వచించిన రోజు. ఈ రోజుతోనే పల్లె చెరువు కబుర్లు చెప్పింది, నల్లగొండ గోదావరి నీళ్ల కోసం నవ్వింది, కరీంనగర్ కోటి గళాలతో నినాదించింది. ఈ విజయంతోనే రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేసింది %-% కాళేశ్వరం, రైతుబంధు, దళితబంధు, మిషన్ భగీరథ లాంటి పథకాలు జనజీవితాన్ని మేల్కొలిపాయి.

అయితే... ఈ విజయం శాశ్వతం కావాలంటే, ఆ చైతన్యాన్ని నిలబెట్టుకోవాలి. ఆ గర్వాన్ని కాపాడుకోవాలి. జూన్ 2వ తేదీ మనకు గుర్తు చేస్తుంది %-% అస్తిత్వం కోసం చేసిన త్యాగాలు ఎంత విలువైనవో. ఇప్పుడు మళ్లీ, తెలంగాణ గళం ఎత్తే సమయం వచ్చింది. ప్రజల ఆకాంక్షలను కాపాడే పాలన అవసరం. ప్రజల పాలనకు ప్రజలే రక్షకులవాలసిన అవసరం మరింత ఎక్కువైంది.

జూన్ 2 అనేది ఒక ముగింపు కాదు - అది ఒక ప్రారంభం.

తెలంగాణ స్ఫూర్తిని మన హృదయంలో నిలుపుకుందాం.

విజయం గర్వంతోనే కాదు - బాధ్యతతో కూడినదిగా భావిద్దాం.

జూన్ 2వ తేదీ... ఇది కేవలం క్యాలెండర్లో కనిపించే ఒక తేదీ మాత్రమే కాదు. ఇది కోట్లాది తెలంగాణవాసుల ఆత్మగౌరవానికి, ఆత్మబలానికి, తమ స్వీయభావానికి నిలువెత్తు ప్రతీక. ఈ రోజు, ఎన్నో త్యాగాలు, అనేక పోరాటాల, ఆకాంక్షల, ఆశల చరమగీతంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించింది.

తెలంగాణ ఉద్యమం దేశ చరిత్రలో ఒక విశిష్ట ఘట్టం. ఉద్యమ గర్జనలతో, చీమల దండులా కదిలిన జనం "జై తెలంగాణ" అంటూ నినాదాలు చేస్తూ నడకలు సాగించారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు - ఒక్కొక్కరూ ఒక యోధులుగా మారారు. ఇది ఒక రాష్ట్రం కోసం సాగిన సమరమే కాదుబీ ఇది ఒక భావం కోసం పోరాటం.

ఈ మహెూద్యమానికి దిశానిర్దేశం చేసిన నాయకత్వం కేసీఆర్ గారిది. ఉద్యమ రాజకీయాన్ని ప్రజల ఊపిరిగా మలిచిన ఆయన, టీఆర్ఎస్ పార్టీని ఆధారంగా తీసుకుని తెలంగాణకు స్వపరిపాలన సాధించారు. ఇది రాజకీయంగా కాదు ప్రజల మానసిక వికాసానికి, భౌగోళిక హక్కులకు, ఆర్థిక స్వావలంబనకు లభించిన గొప్ప గెలుపు.

జూన్ 2వ తేదీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని నూతనంగా నిర్వచించిన రోజు. ఈ రోజుతోనే పల్లె చెరువు కబుర్లు చెప్పింది, నల్లగొండ గోదావరి నీళ్ల కోసం నవ్వింది, కరీంనగర్ కోటి గళాలతో నినాదించింది. ఈ విజయంతోనే రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేసింది కాళేశ్వరం, రైతుబంధు, దళితబంధు, మిషన్ భగీరథ లాంటి పథకాలు జనజీవితాన్ని మేల్కొలిపాయి.

అయితే... ఈ విజయం శాశ్వతం కావాలంటే, ఆ చైతన్యాన్ని నిలబెట్టుకోవాలి. ఆ గర్వాన్ని కాపాడుకోవాలి. జూన్ 2వ తేదీ మనకు గుర్తు చేస్తుంది - అస్తిత్వం కోసం చేసిన త్యాగాలు ఎంత విలువైనవో. ఇప్పుడు మళ్లీ, తెలంగాణ గళం ఎత్తే సమయం వచ్చింది. ప్రజల ఆకాంక్షలను కాపాడే పాలన అవసరం. ప్రజల పాలనకు ప్రజలే రక్షకులవాలసిన అవసరం మరింత ఎక్కువైంది.

తెలంగాణను త్యాగాలతో తెచ్చుకున్నాం. ఇప్పుడు ఆ తెలంగాణను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. పాలకులు మారినా, ప్రజల చైతన్యం మారకూడదు. జూన్ 2 మనకు చెబుతోంది - మన స్వప్నాన్ని మనమే కాపాడుకోవాలి.

ఉపసంహారం: జూన్ 2 - గర్వకారణమే కాదు, బాధ్యతనూ గుర్తుచేసే తేది

తెలంగాణ సాధన అనేది ముగింపు కాదని, అది ప్రారంభమని జూన్ 2 స్పష్టంగా చెబుతోంది. ప్రతి తెలంగాణవాసి ఈ రోజు త్యాగాలను స్మరించాలి, చైతన్యాన్ని నిప్పిరుగాలి, ప్రజాస్వామ్యానికి శక్తిని కలిపే బాధ్యతను గుర్తు చేసుకోవాలి.

జూన్ 2 అనేది ఒక ముగింపు కాదు - అది ఒక ప్రారంభం.

తెలంగాణ స్ఫూర్తిని మన హృదయంలో నిలుపుకుందాం.

విజయం గర్వంతోనే కాదు -బాధ్యతతో కూడినదిగా భావిద్దాం.

జై తెలంగాణ!

## ఇది నా తెలంగాణ

శాతవాహనుల కాలపు
శౌర్య పరక్రమభూమి

కాకతీయ రాజుల
కళల కణాచి ఈనెల
విష్ణుకుండిన పలికిన
విశ్వగితి ఈ పుడమి!!

పువ్వులను పూజించే
పచ్చని సంస్కృతి
అలయి బాలయి అనే
అందమైన సంస్కృతి
బతుకు చిత్రం మార్చే
బంధు సంస్కృతి!!

కమ్మని పాటల ఊట
జానపదుల పుదొట
భాగవతపు పోతున్నది
భక్తి నేర్పిన జాడ!!

బతుకమ్మలను కొలిచేటి
బంగారు కాంతుల జనా
పీర్ల పండుగతో
చేరదీశే సంస్కృతి!!

సమ్మక్క సారలమ్మ
సమైక్య సంస్కృతి
వీరులను కీర్తించే
దీరా సంస్కృతి!!

ద్విపదను అందించిన
ఆదికవి పాల్కురికి
అచ్చ తెలుగు పలుకుల
అందమైన ఈ నేల!!

ముప్పై మూడు జిల్లాల
ముచ్చటైన తెలంగాణ
విభిన్న మతాల
వేద భూమి ఈనేల
కోటి కాంతుల జానా!!

నా తెలంగాణ
కోటి రతనాల వీణ

-దేవులపల్లి రమేశ్,
నంగునూర్, సిద్దిపేట
చరవాణి :9963701294



భక్తి

# ఎప్పటికీ చెడనిది



వయసుపైబడిన ఒక జమీందారుకు పవిత్ర శివ క్షేత్రమైన రామేశ్వరం చూడాలనిపించింది. ప్రయాణ ఏర్పాట్లు సిద్ధం చేసుకుని బయల్దేరే ముందు తన తల్లి ఆశీర్వాదం కోసం వెళ్లాడు. 'కాశీ, రామేశ్వరం చూడాలని ఉన్నా నేను చూడలేకపోయాను. నీకు ఆ అదృష్టం కలిగింది, చాలా సంతోషం. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటిగా ప్రసిద్ధి గాంచిన రామేశ్వరం వెళ్తున్న నీకు ఎప్పటికీ చెడనిది ఏమిటో తెలుస్తుందిలే నాయనా!' అని ఆశీర్వదించి పంపింది. ప్రయాణంలో జమీందారుకు తన తల్లి చెప్పిన 'ఎప్పటికీ చెడనిది ఏమిటి?' అని ఆలోచనలు మొదలయ్యాయి. ఎంత ఆలోచించినా అతనికి సరైన సమాధానం స్ఫురించలేదు. తనతోపాటు ప్రయాణిస్తున్న వారిని అడిగి చూశాడు. సంతృప్తికరమైన సమాధానమేదీ దొరకలేదు. ఎలాగైతేనేమి రామేశ్వరం చేరాడు. రామనాథ స్వామిని దర్శనం చేసుకున్నాడు. గుడి సమీపంలోని సముద్రం ముందు అలలవైపు చూస్తూ తన తల్లి మాటలను గుర్తు తెచ్చుకుని ఆలోచిస్తూ కూర్చున్నాడు.

ఇసుకలో నడిచి వెళ్తున్న ఓ సాధువు జమీందారును చూసి ఆగాడు. 'దేని గురించి దీర్ఘంగా ఆలోచిస్తున్నావు?' అని అడిగాడు. తన తల్లి పలికిన మాటలు చెప్పాడు జమీందారు. సాధువు చిన్నగా నవ్వి 'జన్మించిన ప్రతి ఒక్కరూ తమ జీవిత కాలంలో ఎన్నో పనులు చేస్తుంటారు. వీటిలో మంచి చెడు కలిసి ఉంటాయి. అవి మంచైనా, చెడైనా ఆ కర్మఫలాన్ని మాత్రం తప్పకుండా అనుభవించి తీరాల్సిందే. ఇందులో ఎవరికీ ఎలాంటి మినహాయింపు ఉండదు. దేవుడైనా సరే, మానవ జన్మ స్వీకరించాక కర్మఫలాన్ని అనుభవించక తప్పదు. ఏ వస్తువైనా, పదార్థమైనా కొన్నాళ్లకు చెడి పోతుందేమో కానీ చేసిన కర్మలు ఎప్పటికీ చెడవు. ఆ కర్మఫలం అనుభవించేంత వరకు అవి మనతోటే ఏమాత్రం చెడకుండా ఉంటాయి' అని సమాధానమిచ్చి వెళ్లిపోయాడు. 'కర్మఫలం అనుభవించక తప్పదని, కష్టనష్టాలకు దేవుడిని నిందించడం మంచిది కాదని' తన తల్లి చెప్పకనే చెప్పిన మాటల అంతరార్థాన్ని జమీందారు తెలుసుకున్నాడు.



## శారీరకంగా సుఖం కోసం అమ్మాయి వేధింపులు.. యువకుడు ఆత్మహత్య..



**సురేంద్రనగర్-నవభూమి:**జంబలకడి పంబ సినిమాలో చూపించినట్లు.. ఈ మధ్య కాలంలో మగాళ్లపై కూడా అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. శారీరక సుఖం కోసం మగాళ్లను వేధిస్తున్న ఆడవాళ్లు ఎక్కువైపోయారు. తాజాగా, యువతి వేధింపులు భరించలేక ఓ యువకుడు ప్రాణాలు తీసుకున్నాడు. శుక్రవారం రాత్రి కాలేజీ హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఈ సంఘటన హిమాచల్ ప్రదేశ్‌లోని సురేంద్రనగర్‌లో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు, మృతుడి తల్లి తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే..0 ఏళ్ల ఓ యువకుడు హిమాచల్ ప్రదేశ్‌లోని సురేంద్ర నగర్‌లో ఉన్న జవహార్‌లాల్ నెహ్రూ గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నాడు. అదే కాలేజీలో చదువుతున్న ఓ అమ్మాయి అతడిపై కన్నేసింది. శారీరకంగా కలవాలంటూ అతడిపై ఒత్తిడి తీసుకురాసాగింది. రోజు రోజుకు ఆమె ఒత్తిడి పెరగటంతో అతడు తట్టుకోలేకపోయాడు. ఈ విషయాన్ని తల్లికి చెప్పుకుని ఏడ్చాడు. శుక్రవారం రాత్రి హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. చనిపోయే ముందు ఓ సూసైడ్ నోట్ రాశాడు. తన చావుకు ఆ అమ్మాయే కారణం అని రాసుకొచ్చాడు.శనివారం ఉదయం గది తలుపులు తెరిచి చూడగా.. అతడు విగతజీవిగా కనిపించాడు. కాలేజ్ యజమాన్యం పోలీసులకు ఈ సమాచారం అందించింది. సమాచారం అందుకున్న వెంటనే వారు అక్కడికి చేరుకున్నారు. యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపారు. సంఘటనా స్థలం నుంచి సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. యువకుడి చావుకు కారణం అని భావిస్తున్న అమ్మాయిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## ఆధిపత్యం కోసం చైనా ఎత్తుగడ.. ఇండియాను ఒంటరిని చేసి..



**న్యూఢిల్లీ-నవభూమి:**చైనా తన దుష్ట బుద్ధి మార్చుకోవటం లేదు. అనవసరంగా భారతదేశాన్ని ఇబ్బందిపెట్టే ప్రయత్నాలు చేస్తూనే ఉంది. తన మిత్ర దేశం పాకిస్తాన్‌తో కలిసి కొత్త కొత్త కుట్రలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే చైనా ఓ కొత్త సంస్థకు రూపకల్పన చేసింది. ఇంటర్ నేషనల్ మీడియేషన్ ఆర్గనైజేషన్ ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ ద్వారా దక్షిణ ఆసియా దేశాలపై ఆధిపత్యం సాధించడానికి చూస్తోంది. ఇప్పటికే పాకిస్తాన్ దేశంపై చైనా పూర్తి స్థాయిలో పట్టు సాధించింది. ఇప్పుడు మిగిలిన దేశాలపై పట్టు సాధించడానికి చూస్తోంది.

ఈ మేరకు ఎంతో చాకచక్యంగా పావులు కదుపుతోంది. ఓ వైపు దక్షిణ ఆసియాలో దౌత్య సంబంధాలు మెరుగుపరుచుకుంటూనే.. మరో వైపు ఇండియాను ఒంటరిని చేసే ప్రయత్నం మొదలెట్టింది. అందుకే గత మే 30వ తేదీన ఇంటర్ నేషనల్ మీడియేషన్ ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేసింది. దక్షిణ ఆసియాలోని దేశాలను ఇందులో భాగం కమ్మని కోరుతోంది. ఇప్పటికే పాకిస్తాన్ ఈ సంస్థలో చేరిపోయింది. నేపాల్ దేశానికి కూడా ఆహ్వానం వెళ్లింది. ప్రారంభ కార్యక్రమానికి నేపాల్ విదేశాంగ మంత్రి అర్జు రానా దూబా వెళ్లారు.అయితే, ఆ సంస్థలో చేరడానికి నేపాల్ అంతగా ఆసక్తి చూపటం లేదు. ఒక వేళ %×ూవీవఎ%లో దక్షిణ ఆసియాలోని దేశాలు చేరితే.. అది భారత్‌కు నష్టమే అని చెప్పాలి. దక్షిణ ఆసియాలో చైనా స్థానం మరింత బలపడుతుంది. అందుకే భారత్ ఈ సవాలును ఎదుర్కోవడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చైనా పన్నాగాలకు చెక్ పెట్టేలా కొత్త ఆలోచనలు చేయకతప్పదు.

## ఆర్మీలో క్రమశిక్షణే ముఖ్యం.. మతం కాదు



**న్యూఢిల్లీ-నవభూమి:** సైనిక దళాలు వాటి యూనిఫారం ద్వారా కలిసి ఉంటాయే తప్ప మతం కారణంగా విడిపోవని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. విధుల్లో భాగంగా మతపర పరేడ్‌లో పాల్గొనడానికి ఇష్టపడని ఓ క్రైస్తవ ఆర్మీ అధికారిని విధుల నుంచి తొలగించడం సబబేనని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ శైలేందర్ కౌర్‌ల ధర్మాసనం తీర్పు చెప్పింది. ఆ అధికారి విధులు నిర్వర్తించే రెజిమెంట్‌లో గురుద్వారా, మందిరం ఉన్నాయి. విధుల్లో భాగంగా జవాన్లు ప్రతివారం ఆ గుడిలోనికి వెళ్లి పూజలు చేసి, మతపర పరేడ్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. ట్రూప్ లీడర్‌గా ఆ అధికారే తన కింద పనిచేసే జవాన్లను గుడికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. అయితే తాను క్రిస్టియన్‌ను అయినందున అలాంటి పూజలు చేయలేనని, తనకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఉన్నతాధికారులు ఇందుకు నిరాకరించారు. 2021 మార్చి 3న ఉద్యోగం నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిని సవాలు చేస్తూ ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. "ప్రస్తుత కేసు మతస్వేచ్ఛకు సంబంధించినది ఎంతమాత్రం కాదు. ఉన్నతాధికారి ఇచ్చిన చట్టబద్ధమైన ఆదేశాలను పాటించారా, లేదా అన్నదే ముఖ్యం" అని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది.

## పెళ్లాడి గర్భవతిని చేసి ముఖం చాటేసి




**న్యూఢిల్లీ-నవభూమి:**విజిట్ వీసాపై యూఏఈ వెళ్లిన హైదరాబాద్ యువతిపై అక్కడ పాకిస్థాన్ యువకుడు కన్నేశాడు. ప్రేమ పేరుతో నమ్మించి, పెళ్లి చేసుకుని ఆమెను గర్భవతిని చేశాడు. వీసా గడువు ముగియడంతో ఆమెను హైదరాబాద్‌కు పంపి అతడు ముఖం చాటేశాడు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని దోమలగూడకు చెందిన 22 ఏళ్ల యువతి గత ఏడాది విజిట్ వీసాపై యూఏఈకి వచ్చింది. అబుధాబీలోని సూపర్ మార్కెట్‌లో పని చేసే ఆమెకు పాకిస్థాన్ యువకుడు(30) పరిచయమయ్యాడు. ఆ పరిచయం ప్రేమగా మారింది. తల్లిదండ్రులు లేని ఆమె పేదరికాన్ని ఆసరాగా చేసుకున్న యువకుడు రెగ్యులర్ వీసాను ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి ఆమెను అబుధాబీ న్యాయ స్థానంలో పెళ్లి చేసుకున్నాడు. కొన్ని నెలల కాపురం అనంతరం ఆమె గర్భం దాల్చింది. అయితే, ఆమె విజిట్ వీసాను రెన్యువల్ చేయకుండా యువకుడు తప్పుదారి పట్టించాడు. తాను శాశ్వత వీసా పంపిస్తానని మభ్యపెట్టి ఆమెను హైదరాబాద్‌కు పంపించాడు. నెలలు గడుస్తున్నా యువతికి వీసా రాలేదు. యువకుడిని గట్టిగా నిలదీయడంతో ఫోన్ స్విచాఫ్ చేశాడు. దీంతో ఆమె మోసపోయానని గ్రహించింది. అదే సమయంలో తాను గర్భవతినని తెలుసుకుని ఆందోళనకు గురైంది. శత విధాలుగా ప్రయత్నాలు చేసిన అనంతరం యువకుడు అందుబాటులోకి వచ్చాడు. విజిట్ వీసా గడువు ముగిసిన తర్వాత వెళ్లినందున మళ్లీ యూఏఈకి రావడానికి నిబంధనలు ఒప్పుకోవని, పొరుగున ఉన్న ఖతార్‌కు వస్తే తాను కలుస్తానని చెప్పాడు. దీంతో ఆమె హైదరాబాద్ నుండి రెండు రోజుల వీసాపై ఖతార్ వచ్చింది. యువకుడికి ఫోన్ చేయగా స్విచాఫ్ రావడంతో మళ్లీ మోసపోయానని గ్రహించింది. సహాయం కోసం భారత ఎంబసీకి పరిగెత్తింది. అధికారుల సూచనతో ఆ యువతి శుక్రవారం హైదరాబాద్‌కు వెళ్లిపోయింది.

## ప్రతీ పదంపై నిఘా.. 5 నిమిషాలకో స్క్రీన్‌షాట్

**న్యూఢిల్లీ-నవభూమి:** మన ఫోన్‌లో ఏదైనా మన వ్యక్తిగతం.. సోషల్ మీడియా మొదలు అంతర్జాతీయ వెబ్‌సైట్ల దాకా అందులో ఏం చూసేదీ మనిష్టం. కానీ ఉత్తరకొరియాలో మాత్రం ఫోన్ అంటే ఓ నిఘా సాధనం. ఫోన్‌లో ఏం చూస్తున్నదీ, ఏం చేస్తున్నదీ క్షణక్షణం ప్రభుత్వానికి తెలిసిపోతుంది. చివరికి ఫోన్‌లో టైప్ చేసే పదాలపైనా నిఘా ఉంటుంది. ఆ పదాలు ఆటోమేటిగ్గా వేరే పదాల కింద మారిపోతాయి. ఉత్తరకొరియా నుంచి బయటికి స్మగ్లింగ్ చేసిన ఒక స్మార్ట్‌ఫోన్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన బీబీసీ ఆ వివరాలతో ఓ కథనం ప్రచురించింది. ఉత్తర కొరియాలో స్మార్ట్‌ఫోన్లన్నీ ప్రత్యేకంగా ప్రోగ్రామింగ్ చేసి ఉంటాయి. సమాచారం ఏదైనా ఆటోమేటిగ్గా సెన్సార్ అవుతుంది. ముఖ్యంగా దక్షిణ కొరియాకు చెందిన భాష, సంస్కృతి, ఇతర అంశాలపై నిషేధం ఉంటుంది. ఉదాహరణకు ఫోన్‌లో దక్షిణ కొరియా అని టైప్ చేస్తే.. దానంతట అదే 'పప్పెట్ స్టేట్ (తోలుబొమ్మ దేశం)' అని మారిపోతుంది.

# పాకిస్థాన్‌లో నీటి కష్టాలు



**న్యూఢిల్లీ-నవభూమి:**పహల్గామ్ :పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు తాత్కాలికంగా నిలిపివేయడంతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరివుతోంది. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌కు సిందూ జలాలు ఆగిపోవడంతో ఈ ఏడాది ఖరీఫ్ పంటల సాగు గణనీయంగా దెబ్బతినే ప్రమాదం నెలకొంది. మంగళా (జీలమ్ నదిపై), టర్బేలా (సింధూ నదిపై) ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వ 50% కంటే తక్కువకు పడిపోయింది. దీనికి తోడు చీనాబ్ నది ప్రవాహాన్ని భారత్ నియంత్రించడం పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మారింది.పాక్ సింధూ నది వ్యవస్థ అథారిటీ తాజా అంచనాల ప్రకారం.. ఆ దేశంలో మొత్తం నీటి ప్రవాహంలో 21% తగ్గుదల ఉంది. మొత్తం 5.9 మిలియన్ అడుగులకు గానూ డ్యామ్‌లో కేవలం 2.7 మిలియన్ అడుగులు, టర్బేలా డ్యామ్ సామర్థ్యం 11.6 మిలియన్ అడుగులు కాగా.. కేవలం 6 మిలియన్ అడుగులు మాత్రమే ఉంది. 'మరాలా వద్ద చీనాబ్ నదికి భారత్ నీటి సరఫరా నిలిపివేయడంతో ఖరీఫ్ ఆరంభ సీజన్‌లో తీవ్రమైన నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది' అని ఐఆర్ఎస్ఏ ఆందోళన వ్యక్తం చేసింది.పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతికారంగా సిందూ నదీ జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు భారత్ ప్రకటించింది. దాంతో పాటు బగ్లీహార్, సలాల్ డ్యామ్‌ల గేట్లను మూసివేసింది. నదీ జలాల ప్రవాహ డేటాను పాకిస్థాన్‌తో పంచుకోవడం నిలిపివేసింది. ఈ చర్యలతో వరదల సమయంలో పాక్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి కూడా ఆటంకం ఏర్పడుతుంది. మరోవైపు, సింధూ జలాలను భారత్ నిలిపివేయడంతో పాకిస్థాన్‌లోని సింధ్ ప్రాంతంలో రైతులు చేపట్టిన ఆందోళలు హింసాత్మకంగా మారాయి. ఏకంగా సింధ్ రాష్ట్ర హోమ్ మంత్రి ఇంటికే నిప్పు పెట్టారు.కాగా, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తజికిస్థాన్‌లో గ్లేషియర్ పరిరక్షణ సదస్సులో మాట్లాడుతూ.. 'సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దుచేసి అంతర్జాతీయ జల హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోంది' అని ఆరోపించారు. అంతర్జాతీయ సమాజం దృష్టిని ఆకర్షించేందుకు ఉద్దేశపూర్వకంగా పాకిస్థాన్ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం..పశ్చిమ నదులు సింధు, జీలమ్, చీనాబ్‌లపై పాక్ సాగు పూర్తిగా ఆధారపడి ఉంది. అయితే, ఈ నదులపై భారత్‌కు 3.6 %హీూఖీ% వరకు నీటిని వాడుకునే హక్కు ఉన్నా, పూర్తిగా వినియోగించుకోపోవడం వల్ల పాకిస్థాన్‌కు పరోక్షంగా లబ్ది కలిగింది. కానీ, ప్రస్తుతం భారత్ తన హక్కులను పూర్తి వినియోగించడం ప్రారంభించినట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇది పాక్ సాగు, విద్యుత్ ఉత్పత్తి రంగాలపై తీవ్ర ప్రభావం చూపనుంది.ఈ సమస్య కేవలం వ్యవసాయానికి మాత్రమే కాదు, ద్వైపాక్షిక సంబంధాల్లో కూడా తీవ్ర పరిణామాలకు దారి తీసే అవకాశం ఉంది. ప్రత్యేకించి సింధూ నదీ జలాల ఒప్పందంలో భారత్ వైఖరి మారితే పాక్ వ్యవసాయ, ఆర్థిక రంగాలపై దీర్ఘకాలిక ప్రభావం తప్పదు.

# కామాంధుడికి 30 ఏళ్లు జైలు



**చెన్నై-నవభూమి:**దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చెన్నైలోని అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక దాడి కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. లైంగిక దాడికి పాల్పడిన కామాంధుడు జ్ఞానశేఖరన్‌కు యావజ్జీవిత ఖైదు విధించింది. గతేడాది డిసెంబరులో యూనివర్సిటీ ప్రాంగణంలోనే యువతిపై జ్ఞానశేఖరన్ అఘాయిత్యానికి తెగబడిన విషయం తెలిసింది. ఈ కేసులో నిందితుడ్ని దోషిగా నిర్ధారించిన చెన్నై మహిళా కోర్టు న్యాయమూర్తి ఎం. రాజలక్ష్మి . అతడు కనీసం 30 ఏళ్లపాటు జైలు శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు. అతడిపై నమోదైన లైంగికదాడి, అత్యాచారం, భయపెట్టడం, అపహరణ వంటి 11 తీవ్రమైన ఆరోపణల్లోనూ దోషిగా తేల్చింది. ఈ కేసులో మొత్తం 29 మంది సాక్షులు వాంగ్మూలం సేకరించిన పోలీసులు.. 100 పేజీల ఛార్జీషీట్ దాఖలు చేశారు. నిందితుడు తన తల్లి, ఎనిమిదేళ్ల కుమార్తెకు తానే ఆధారమని, శిక్ష తగ్గించాలని అభ్యర్థించాడు. అయితే కోర్టు దీనిని తోసిపుచ్చి, గరిష్ఠ శిక్ష అవసరమని తీర్పు చెప్పింది.

2024 డిసెంబర్ 23న అన్నా యూనివర్సిటీ ప్రాంగణంలోకి చొరబడిన నిందితుడు.. బాధితురాలు, ఆమె స్నేహితుడిపై దాడిచేశాడు. అనంతరం యువతిపై అత్యాచారానికి పాల్పడి.. వీడియో తీసి, అనంతరం బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నించాడు. బాధిత విద్యార్థిని ఫిర్యాదుతో కేసు నమోదుచేసిన పోలీసులు.. అదే రోజు సాయంత్రమే అద్ని అరెస్ట్ చేశారు.ఈ సంఘటన తమిళ రాజకీయాలను కుదిపేసింది. అధికార డీఎంకే పార్టీతో అతడికి సంబంధాలున్నాయని ప్రతిపక్షాలు దుమ్మెత్తిపోశాయి. దాడి సమయంలో 'ఒక సార్‌కి ఫోన్ చేస్తానంటూ' నిందితుడు అన్నాడని, ఆ సార్ ఎవరని ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిస్వామి నిలదీశారు. అయితే, పోలీసులు 'ఆ ఫోన్ సంభాషణ నిజమైనది కాదని, నిందితుడు నటించాడు.. ఇతరులకు ఇందులో ప్రమేయం లేదని' పేర్కొన్నారు.బీజేపీ నేత కె. అన్నామలై.. ఉదయనిధి స్టాలిన్‌తో నిందితుడు దిగిన ఫోటోను షేర్ చేస్తూ, అతడు డీఎంకే సభ్యుడు అని ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను డీఎంకే ఖండించింది. 'అతను కేవలం పార్టీ అభిమాని.. సభ్యుడు కాదు' అని ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, అన్నామలై ఈ దాడికి నిరసనగా స్వయంగా తనను తానే కొరడాతో కొట్టుకుని దండించుకుని, 48 రోజుల ఉపవాస దీక్ష, యాత్ర మొదలుపెట్టారు.ఈ కేసు ఎఫ్ఐఆర్‌లో బాధితురాలి వ్యక్తిగత వివరాలు బయటపడటం తీవ్ర విమర్శలకు దారి తీసింది. కోర్టు దీనిని తీవ్రంగా పరిగణించి కేవలం మహిళా అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుచేసింది. బాధితురాలికి తాత్కాలిక సహాయంగా రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# రథానికి ఫైటర్ జెట్ టైర్లు



**కోల్‌కత్తా-నవభూమి:** కోల్‌కతాలోని శ్రీ జగన్నాథ ఆలయ రథానికి ఎవరూ ఊహించని సరికొత్త చక్రాలు రాబోతున్నాయి. ఇప్పటికే ఈ రథానికి ఇస్కాన్ విమాన టైర్లను వినియోగించింది. మొన్నటి వరకు బోయింగ్ విమానం టైర్లను వాడగా.. తాజాగా మరింత అప్‌డేట్ అవుతూ.. ఏకంగా యుద్ధ విమాన టైర్లనే రంగంలోకి దింపింది. సుఖోయ్-30 ఫైటర్ జెట్ కోసం తయారు చేసిన టైర్లను.. ఈ రథానికి వాడేందుకు సిద్ధం అయింది. ఈ విషయాన్ని నేరుగా మందిర నిర్వాహక సంస్థ ఇస్కానే వెల్లడించింది. ఐదు దశాబ్దాల క్రితం చెక్కతో చేసిన చక్రాలతో ప్రారంభమైన ఈ రథయాత్ర.. యుద్ధ విమాన టైర్లను వాడేందుకు కారణం ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.కోల్‌కతాలోని శ్రీ జగన్నాథ ఆలయం గురించి తెలియని వాళ్లుండరు. అలాగే ఆ స్వామిని దర్శించుకోవడానికి దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలే కాకుండా విదేశాల నుంచి సైతం పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. అయితే 50 ఏళ్ల క్రితం నుంచి ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథుడి రథయాత్రను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. 1972లో తొలిసారి చిన్న రథంపై ముగ్గురు దేవతామూర్తులను వీధుల్లో తిప్పారు. కానీ ఆ తర్వాత ఐదేళ్లకు ఇస్కాన్ సభ్యుడు జగన్నాథుడితో పాటు అతడి తోబుట్టువులు అయిన బలభద్రుడు, సభద్రా దేవి కోసం మూడు కొత్త, పెద్ద రథాలను విరాళంగా ఇచ్చారు. అప్పుడు ఆ రథాలకు చెక్కతో చేసిన టైర్లే ఉండేవి.కొన్నేళ్ల పాటు ఇలాగే రథయాత్ర చేస్తూ రాగా.. అవి అరిగిపోయాయి. అలాగే మరమ్మత్తులు కూడా చేయించాల్సి వచ్చింది. రథయాత్ర చేస్తున్న ప్రతీసారి ఇదే సమస్య రావడం గుర్తించిన ఇస్కాన్ కోల్‌కతా వైస్ ప్రెసిడెంట్ రాధారామ్ దాస్.. వాటిని మార్చాలని నిర్ణయింకున్నారు. అయితే రథాలు చాలా పెద్దగా ఉండడంతో.. ఎక్కువ బరువును మోయాల్సిన టైర్లను పెట్టించాలనుకున్నారు. అందుకోసం ముందుగా రథం బరువును కొలవాలనుకున్నారు. అనేక సమస్యలను ఎదుర్కుంటూ ఎట్టకేలకు వాటిని తూకం వేయగలిగారు. ఇలా రథం బరువు 9 టన్నులు ఉన్నట్లు గుర్తించారు.అలాగే యాత్ర సమయంలో, అయ్యగార్లు, భక్తులు దానిపై ఉంటారు కాబట్టి.. ఆ బరువును కూడా అందులో కలిపారు. అలా మొత్తంగా 16 టన్నుల బరువు ఉంటుందని గుర్తించి.. అందుకు తగ్గట్లుగా టైర్లను తయారు చేయించారు. ఇలా ముందుగా బోయింగ్ విమానం టైర్లను వాడారు. కానీ గతేడాది వాటిల్లో కూడా సమస్యలు మొదలు అయ్యాయి. దీంతో ఇస్కాన్ నిర్వాహకులు మరింత మెరుగైన టైర్లను వాడాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం విస్తృతంగా శోధించి యుద్ధ విమాన టైర్లను పెట్టించాలనుకున్నారు. ఇందుకోసం సదరు సంస్థను కలవగా.. వారు ఆశ్చర్యపోయారు. కానీ ఆ తర్వాత వీరు చెప్పిందంతా విని టైర్లను అమ్మేందుకు సిద్ధం అయ్యారు.అయితే జగన్నాథుడి రథం కోసం మొత్తంగా నాలుగు టైర్లు విక్రయించేందుకు సదరు సంస్థ 2024 డిసెంబర్ నెలలో ఒప్పుకుంది. రూ.1.80 లక్షలకు నాలుగు టైర్లను ఇటీవలే తయారు చేసి ఇచ్చింది. దీంతో ఇస్కాన్.. ఈ చక్రాలను జగన్నాథుడి రథానికి అమర్చి 24 కిలో మీటర్ల మేర టెస్ట్ డ్రైవ్ రన్ నిర్వహించింది. అన్నీ బాగానే ఉన్నాయని గుర్తించిన అనంతరమే ఆ టైర్లను అమర్చింది. అయితే మరికొద్ది రోజుల్లో జరగబోయే జగన్నాథుడి రథయాత్రకు ఈ

## 'నా తల్లి ఎక్కడుంది.. కోర్టులో హాజరుపర్చాలి'.. సుప్రీంకోర్టులో అస్సాం యువకుడి పిటిషన్



**న్యూఢిల్లీ-నవభూమి:**అస్సాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆ రాష్ట్రానికి చెందిన ఒక యువకుడు సుప్రీంకోర్టు లో పిటిషన్ వేశాడు. తన తల్లిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారని, ఆమె ఎక్కడుందో తెలియడం లేదని, ఆమెను కోర్టులో హాజరుపర్చాలని కోరుతూ హెబియస్ కార్పస్ పిటిషన్ వేశాడు. ఈ క్రమంలో ఆ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. వివరాల్లోకి వెళ్తే.. మనోవర బెవా అనే మహిళ బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తిగా పరిగణిస్తూ 2016లో అస్సాం ప్రభుత్వం ఆమెను అదుపులోకి తీసుకుంది. మూడేళ్లపాటు నిర్బంధ శిబిరంలో ఉంచింది. 2019లో ఆమెకు నిర్బంధం నుంచి విముక్తి కలిగింది. నాడు మనోవరకు సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. నాటి నుంచి వాటిని పాటిస్తూ అస్సాంలో ఉంటున్న ఆమెను ఇటీవల పోలీసులు మళ్లీ నిర్బంధించారు.అయితే తన తల్లి గురించి ఏ సమాచారం లేదని ఆందోళనకు గురైన ఆమె కుమారుడు తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. నిర్బంధ శిబిరం నుంచి విడుదలయ్యాక సుప్రీంకోర్టు ఇచ్చిన షరతులను పాటిస్తూ తన తల్లి జీవిస్తోందని, కానీ ఇటీవల స్టేట్‌మెంట్ నమోదు చేయాలంటూ తన తల్లిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారని, అక్కడికి వెళ్లిన అమ్మ మళ్లీ తిరిగి రాలేదని పిటిషన్‌లో పేర్కొన్నాడు.అమ్మ కోసం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినా ఆమెను కలుసుకోలేకపోయానని, ఆమెకు సంబంధించిన కేసు ఇంకా సుప్రీంకోర్టులో పెండింగ్‌లోనే ఉందని పోలీసులకు చెప్పేందుకు ప్రయత్నించానని, అయినప్పటికీ ఆమెను విడుదల చేసేందుకు వారు నిరాకరించారని ఆ యువకుడు కోర్టుకు తెలియజేశాడు. ఇప్పుడు తన తల్లి ఎక్కడుందో తెలియడం లేదని, తనని కోర్టులో హాజరుపర్చాలని కోరుతున్నానని బాధితుడు పిటిషన్‌లో పేర్కొన్నాడు.

## ఆపరేషన్ సిందూర్‌పై వ్యాసరచన పోటీలు




**న్యూఢిల్లీ-నవభూమి:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌పై రక్షణశాఖ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తోంది. ఈ నెల ఒకటో తేదీ (ఆదివారం) నుంచి 30 వరకూ ఆసక్తి గల వారు ఈ వ్యాస రచన పోటీల్లో పాల్గొనవచ్చు. ఈ పోటీల్లో విజేతలైన ముగ్గురికి రూ.10 వేల చొప్పున నగదు బహుమతితోపాటు వారికి ఆగస్టు 15న ఎర్రకోట వద్ద జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానం ఉంటుంది. 'ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ విధానాన్ని పునర్నిర్వచించిన ఆపరేషన్ సిందూర్' అనే పేరుతో ప్రతి ఒక్కరూ ఒక్క ఎంట్రీ మాత్రమే పంపాల్సి ఉంటుందన్న రక్షణశాఖ.. హిందీ లేదా ఇంగ్లీషులో మాత్రమే వ్యాసం రాయాల్సి ఉంటుందని ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. పోటీదారులు తమ ఎంట్రీలను రక్షణ మంత్రిత్వశాఖ లేదా మైగవ్ ఇండియా వెబ్‌సైట్‌లకు పంపాల్సి ఉంటుంది.

## సోషల్ ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠ పనోలీ అరెస్టు



**కోల్‌కతా-నవభూమి:** జూన్ 1: సోషల్ మీడియా (ఇన్‌స్టాగ్రామ్) ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠ పనోలీ (22)ని కోల్‌కతా పోలీసులు అరెస్టుచేశారు. పాకిస్థాన్, దాని ప్రేరిత ఉగ్రవాదులపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై నోరువిప్పని బాలీవుడ్ నటులపైన, మహమ్మద్ ప్రవక్తపైన ఆమె గత నెల 14న అనుచితంగా పోస్టు పెట్టారు. పాక్ పట్ల మెతక వైఖరి అవలంబిస్తున్నారని బాలీవుడ్ సెలబ్రిటీలు, యూట్యూబర్ రణవీర్ అల్లాబాదియాపై అందులో దూషించారు. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో ఆ పోస్టుతోపాటు తన ఇన్‌స్టా అకౌంట్‌లోని కంటెంట్ మొత్తాన్నీ మర్నాడే ఆమె డిలీట్ చేశారు. అయినా కోల్‌కతా పోలీసులు ఆమెపై కేసు నమోదుచేశారు. సమాజంలో వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంచడం., మత భావనలను రెచ్చగొట్టడం.. ఉద్దేశపూర్వకంగా అవమానించడం.. శాంతికి భంగం కలిగించడం వంటి అభియోగాలు మోపారు. శుక్రవారం రాత్రి హరియాణాలోని గురుగ్రామ్‌లో అరెస్టు చేశారు. ట్రాన్సిట్ రిమాండ్‌పై ఆమెను శనివారం కోల్‌కతా కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆమెకు రెండు వారాలు అంటే జూన్ 13 దాకా జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. పుణే న్యాయ విశ్వవిద్యాలయంలో నాలుగో సంవత్సరం 'లా' విద్యార్థిని అయిన శర్మిష్ఠకు 'ఎక్స్', ఇన్‌స్టాగ్రామ్‌లో 1,75,000 మంది ఫాలోవర్లు ఉన్నారు. ఆమె అరెస్టుపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మమతా బెనర్జీ ప్రభుత్వం, కోల్‌కతా పోలీసులపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ ఎంపీ, బాలీవుడ్ నటి కంగనా రనౌత్, బీజేపీ ఐటీ విభాగం ఇన్‌చార్జి అమిత్ మాలవీయ తదితరులు తీవ్ర విమర్శలు చేశారు. అయితే అరెస్టులో తాము చట్టప్రక్రియను పాటించామని కోల్‌కతా పోలీసులు ఆదివారం వివరణ ఇచ్చారు. శర్మిష్ఠకు నోటీసులివ్వడానికి పలు ప్రయత్నాలు చేశామని.. సంబంధిత కోర్టు అరెస్టు వారెంటు జారీచేయడంతో గురుగ్రామ్‌లో చట్టబద్ధంగానే ఆమెను అరెస్టుచేశామని.. అక్కడ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామని.. న్యాయాధికారి ట్రాన్సిట్ రిమాండ్ మంజూరు చేశారని వివరించారు. శర్మిష్ఠ పనోలీ అరెస్టును పవన్ కల్యాణ్ ఆక్షేపించారు. 'శర్మిష్ఠ తన పోస్టును డిలీట్ చేసినా బెంగాల్ పోలీసులు వేగంగా స్పందించి చర్య తీసుకున్నారు. మరి సనాతన ధర్మాన్ని అవహేళన చేసి కోట్ల మంది మనసులను టీఎంసీ ఎంపీలు గాయపరచినప్పుడు వారు ఏం చేశారు? మన ధర్మాన్ని కలుషిత ధర్మమని (మమతా బెనర్జీ) వ్యాఖ్యానించినప్పుడు ఇంత గగ్గోలు పెట్టలేదేం? వాళ్ల క్షమాపణలేవీ? సత్వర అరెస్టులేవీ' అని నిలదీశారు.

## 8న రోదసిలోకి శుభాన్షు శుక్లా



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆక్సియోమ్ నాలుగో అంతరిక్ష వాణిజ్య మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా రోదసిలోకి వెళ్లనున్నారు. ఈ నెల 8న ఫ్లోరిడా నుంచి స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా ఆయన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లనున్నారు. తద్వారా రోదసి యాత్ర చేపట్టిన రెండో భారతీయుడిగా రికార్డు సృష్టించనున్నారు. ఇంతకుముందు రాకేశ్ శర్మ, రష్యా సహకారంతో అంతరిక్షయానం చేసిన సంగతి తెలిసిందే.దాదాపు 40 ఏండ్ల తర్వాత మళ్లీ ఓ భారతీయుడు రోదసిలోకి వెళ్తుండటం విశేషం. నాసా సహకారంతో శుక్లా ఐఎస్ఎస్‌లో వివిధ శాస్త్రీయ పరిశోధనలు చేయనున్నారు. శుక్లాతో పాటుగా పోలండ్ నుంచి స్లావోస్జ్ ఉజ్నస్కీ-విస్న్యూస్కీ, హంగరీ నుంచి టిబర్ కాపు ఐఎస్ఎస్‌కి వెళ్లనున్నారు.



## పోలీస్ కార్యాలయం నుంచి.. రూ.51 లక్షల నగదు, నగలు చోరీ చేసిన కానిస్టేబుల్



**న్యూఢిల్లీ-నవభూమి:** పోలీస్ కానిస్టేబుల్ ఏకంగా పోలీస్ కార్యాలయానికి కన్నం వేశాడు. స్పెషల్ సెల్ నుంచి రూ.51 లక్షల నగదు, నగలను చోరీ చేశాడు. ఈ విషయాన్ని గుర్తించిన పోలీసులు అలెర్ట్ అయ్యారు. ఆ పోలీస్ కానిస్టేబుల్‌ను అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఖుర్షీద్ గతంలో మలానాలోని పోలీస్ స్పెషల్ సెల్‌లో పని చేశాడు. కొన్ని రోజుల కిందట తూర్పు ఢిల్లీకి అతడు బదిలీ అయ్యాడు.కాగా, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఖుర్షీద్ ఏకంగా పోలీస్ కార్యాలయానికి కన్నం వేశాడు. మే 30న రాత్రి వేళ మలానాలోని పోలీస్ స్పెషల్ సెల్‌కు వచ్చాడు. అందులో ఉన్న రూ.51 లక్షల డబ్బు, బంగారు ఆభరణాలు చోరీ చేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు.మరోవైపు మలా?నా ఇన్‌ఛార్జ్ కొద్దిసేపటికే గ్రహించాడు. స్పెషల్ సెల్ నుంచి డబ్బు, నగలు మాయంపై దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఖుర్షీద్‌ను నిందితుడిగా గుర్తించారు.ఖుర్షీద్‌ను శనివారం అరెస్ట్ చేశారు.

# టర్కీకి భారత్ వార్నింగ్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చిన టర్కీకి భారత్ వరుస షాక్‌లు ఇస్తోంది. టర్కీ తీరును వ్యతిరేకిస్తున్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో టర్కీకి చెందిన ప్రముఖ విమాన రక్షణ సేవల సంస్థ టర్కిష్ టెక్నిక్‌తో తమ కాంట్రాక్ట్ ముగించబోతున్నట్లు ఎయిరిండియా అధికారికంగా ప్రకటించింది. 'ఇలాంటి తరహా భాగస్వామ్యంపై సందేహం ఉంటే మేము ప్రత్యామ్నాయాలను చూసుకుంటాం.. ప్రజాభిప్రాయాన్ని గౌరవించడమే మా ధ్యేయం' అని ఎయిర్ ఇండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కాంప్‌బెల్ విల్సన్ తెలిపారు. కాగా, పాక్‌కు మద్దతు ఇచ్చిన టర్కీకి భారత్ గట్టి సందేశం కూడా పంపిన విషయం తెలిసిందే.ఇటీవల ఇండిగోకు టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో కాంట్రాక్ట్ రద్దుచేసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖ ఆదేశించిన విషయం తెలిసిందే. వెట్ లీజ్ రూపంలో తీసుకున్న రెండు విమానాల వినియోగాన్ని మూడు నెలల్లోగా ముగించాల్సిందిగా ఆదేశించింది. 'డమ్ప్ లీజు' ఒప్పందాన్ని ఆగస్టు 31 నాటికి రద్దు చేస్తామని డీజీసీఏ తెలిపింది. ప్రస్తుతం, ఇండిగో సంస్థ టర్కీ ఎయిర్‌లైన్స్ నుంచి రెండు బోయింగ్ 777-300ER $మానాలను లీజుకు తీసుకొని ఢిల్లీ, ముంబయి నుంచి ఇస్తాంబుల్‌కు సర్వీసులను నడుపుతోంది. వాస్తవానికి ఈ లీజు మే 31తోనే ముగియాల్సి ఉండగా.. ఇండిగో అభ్యర్థన మేరకు డీజీసీఏ పొడిగించింది. ఆరు నెలల పొడిగించాలన్న ఇండిగో అభ్యర్థనను తిరస్కరించింది. దీనికి ముందు టర్కీకి చెందిన సెలెబ్ ఏవియేషన్ ( %జవశ్రీవఎఆ-ాజఋఖ్అశీఅ%) సంస్థకు భారత్‌లోని 9 విమానాశ్రయాల్లో భద్రతా అనుమతులు రద్దు చేశారు. పాకిస్థాన్‌కు ఆయుధ, సైనికపరంగా మద్దతిస్తోన్న టర్కీ.. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌పై దాడులకు డ్రోన్లతో పాటు సిబ్బందిని పంపింది. టర్కీ తయారీ డ్రోన్లు ఉపయోగించినట్టు నివేదికలు స్పష్టం చేశాయి. దీంతో టర్కీ వస్తువులను నిషేధించాలనే డిమాండ్ బలంగా వినిపించింది. బాయ్‌కాట్ టర్కీ నినాదంతో ఆ దేశానికి బుకింగ్‌లు కూడా ట్రావెల్ సంస్థలు నిలిపివేశాయి.'ఇప్పటికే కొన్ని బోయింగ్ 777 విమానాలు టర్కీ సంస్థ వద్ద రిపేరులో ఉన్నాయి. వాటి పనులు పూర్తయ్యే వరకు కొనసాగిస్తాం.. కొత్తగా అవసరమైన రిపేర్, ఓవర్‌హాల్ సేవల కోసం ప్రత్యామ్నాయ సంస్థలను చూస్తున్నాం' అని విల్సన్ తెలిపారు. ప్రస్తుతం ఎయిరిండియా ఇంజినీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ )కొన్ని విమానాల మెయింటెనెన్స్‌ను నిర్వహిస్తోంది. అయినా దాని సామర్థ్యం పరిమితమే కావడంతో ఎయిర్ ఇండియా కొన్ని విమానాలను అబుదాబి, సింగపూర్ వంటి కేంద్రాలకు పంపుతోంది. 'భారత్‌లో పూర్తిగా మెయింటెనెన్స్ సామర్థ్యం లేదు. అందుకే మేము విమానాలను వివిధ దేశాలకు పంపుతున్నాం' అని విల్సన్ అన్నారు.పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పరిణామాలతో భారతీయ విమానాలకు గగనతలాన్ని పాకిస్థాన్ మూసివేసింది. దీనివల్ల ఎయిరిండియా ఐరోపా, ఉత్తర అమెరికా వెళ్లే విమానాలు మళ్లీ దారి మళ్లించాల్సి వస్తోంది. 'ఈ మార్పుల వల్ల కొన్ని విమానాలకు 3 గంటల వరకు ఎక్కువ సమయం పడుతుంది. అయితే, ఇప్పటికీ మూడు నగరాలను మినహాయిస్తే మిగతా అన్ని సిటీలకు నాన్-స్టాప్ సేవలు కొనసాగుతున్నాయి' అని ఆయన స్పష్టం చేశారు. 'మార్గం మార్పుల వల్ల ఖర్చులు పెరుగుతున్నాయి. ఇది వినియోగదారులపై ప్రభావం చూపుతున్నా, ఇప్పటికీ మేము సేవలను కొనసాగిస్తున్నాం' అని విల్సన్ అన్నారు.

## బైక్‌ను ఢీ కొట్టిన కారు.. గాల్లోకి ఎగిరి పడ్డ యువకులు..



**వారణాసి-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. బైక్‌ను ఎస్‌యూవీ కారు బలంగా ఢీ కొట్టింది ఈ ఘటనలో నలుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన గోరఖ్‌పూర్-వారణాసి జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది.నలుగురు యువకులు ఒక బైక్‌పై వెళ్తున్నారు. వారు ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఓవర్‌టెక్ చేస్తుండగా.. అదే సమయంలో ఎదురుగా ఎస్‌యూవీ కారు వచ్చి బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న వ్యక్తులు అమాంతం గాల్లోకి ఎగిరి రోడ్డుపై పడ్డారు. ఈ ఘటనలో నలుగురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విమానాశ్రయంలో అరుదైన పాములు సీజ్..

### థాయ్ నుంచి సరీసృపాలు స్మగ్లింగ్



**ముంబై-నవభూమి:** సరీసృపాల జాతికి చెందిన అరుదైన పాములను ముంబై ఛత్రపతి శివాజీ మహారాజ్ విమానాశ్రయంలో పట్టుకున్నారు. థాయిలాండ్ నుంచి వస్తున్న ప్రయాణికుడి నుంచి వాటిని సీజ్ చేశారు. కొన్ని రోజుల క్రితమే ఇలాంటి సర్పాలను భువనేశ్వర్ ఎయిర్‌పోర్టులోనూ సీజ్ చేశారు. కస్టమ్స్ శాఖ అధికారులు తన ఎక్స్ పోస్టులో ఆ సర్పాలకు చెందిన ఫోటోలను రిలీజ్ చేశారు. బ్యాంకాక్ నుంచి మే 31వ తేదీన వచ్చిన ప్రయాణికుడి నుంచి సరీసృపాలను సీజ్ చేశారు. అతని బ్యాగులో ఆ అరుదైన జాతికి చెందిన పాములను గుర్తించినట్లు చెప్పారు.థాయిలాండ్ నుంచి వస్తున్న ప్రయాణికుల్లో .. వారం రోజుల్లోనే ఇద్దరు వ్యక్తుల నుంచి అరుదైన పాములను స్వాధీనం చేసుకున్నారు. ఆగ్నేయాసియా, భారత విమానాశ్రయాల మధ్య స్మగ్లింగ్ నెట్వర్క్ ఉన్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ముంబై కస్టమ్స్ అధికారులు ఆపరేషన్ చేపట్టారు. దాని ద్వారానే అరుదైన జాతులకు చెందిన ప్రాణులను పట్టుకున్నారు. వీటిల్లో స్పైడర్ టెయిల్ హార్న్డ్ వైపర్స్, ఏసియన్ లీఫ్ టర్టల్స్, పిట్ వైపర్స్ ఉన్నాయి.

## ఆ ప్రకటనపై భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి : పీయూష్ గోయల్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉక్కు, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై భారత్‌కు, అమెరికాకు మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. ఈ ఒప్పందం విషయమై ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ చర్చల్లో పాల్గొన్న సమయంలోనూ మాట్లాడుకున్నారని తెలిపారు.వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయని గోయల్ చెప్పారు. ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయన్నారు. ఇరుదేశాల మధ్య ప్రతిపాదిత, మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం ఈ వారం భారత్‌ను సందర్శించనుందని తెలిపారు. జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం ఉందన్నారు.ఈ విషయంపై భారత వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గత నెలలో వాషింగ్టన్‌లో అధికారులతో చర్చలు జరిపారని గోయల్ తెలిపారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో అధికారిక పర్యటనలో ఉన్న గోయల్ ఆ దేశంతో వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను పెంచుకోవడానికి అక్కడి నాయకులు, వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఉక్కు, అల్యూమినియంపై ఉన్న 25 శాతం సుంకాలను జూన్ 4 నుంచి రెట్టింపు చేస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించారు.అయితే దీనివల్ల భారతీయ ఆటో మొబైల్-భాగాల ఉత్పత్తుల ఎగుమతిదారులపై, ఉక్కు పరిశ్రమల రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరించారు. దాంతో అగ్రరాజ్యానికి చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్య సంస్థ దృష్టికి తీసుకెళ్లింది. భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి, దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ప్రపంచ వ్యాణిజ్య సంస్థ యూఎస్‌కు నోటీసులు పంపగా వాటిని అగ్రరాజ్యం తిరస్కరించింది.

## మూడు దశల్లో బీహార్ ఎన్నికలు..?

**పాట్నా-నవభూమి:** ఈ ఏడాది(2025) బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంది. రెండు లేదా మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం భావిస్తున్నట్లు తెలిసింది. దీపావళి (అక్టోబర్ 20), ఛత్ పూజ (అక్టోబర్ 28) ను దృష్టిలో ఉంచుకొని ఎన్నికలను షెడ్యూల్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా నివేదించింది.కాగా, బీహార్ అసెంబ్లీ పదవీకాలం నవంబర్ 22తో ముగియనుంది. అంతకంటే ముందే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ఎన్నికల సన్నాహాలను పర్యవేక్షించేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఈనెలలోనే బీహార్‌ను సందర్శించనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. త్వరలోనే ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉంది.2020 బీహార్ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. అక్టోబర్ 28, నవంబర్ 3, నవంబర్ 7 తేదీల్లో ఓటింగ్ జరిగింది. నవంబర్ 10న ఎన్నికల ఫలితాలు ప్రకటించారు.

## హుండీ లెక్కింపు టైంలో చేతివాటం



**షిరిడి-నవభూమి:** ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన షిర్డీ సాయిబాబా ఆలయం గురించి అందరికీ తెలిసిందే. అయితే ప్రతిరోజూ వందలాది మంది భక్తులు అక్కడకు వెళ్తూ.. పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తుం టారు. డబ్బుతో పాటు బంగారు, వెండి ఆభ౦ణాలు వేస్తూ మొక్కులు చెల్లించుకుంటారు. అయితే తాజాగా హుండీలు నిండిపోగా.. ఆలయ సిబ్బంది లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టింది. ఈక్రమంలోనే అక్కడే పని చేసే ఓ సిబ్బంది.. హుండీలోని డబ్బులను లెక్కిస్తూనే చేతివాటాన్ని ప్రదర్శించాడు. రూ.500 నోట్ల కట్టలను కొట్టేశాడు. మొత్తంగా లక్షన్నర రూపాయలు దోచేయగా.. అధికారులు విషయం గుర్తించారు. ముఖ్యంగా సీసీటీవీ ఫుటేజీ ద్వారా అతడే డబ్బు కొట్టేసినట్లు తెలుసుకుని ఉద్యోగంలోంచి తీసేశారు. అంతేకాకుండా పోలీసులకు కూడా అప్పగించారు.దేశ నలుమూలల నుంచి కాకుండా షిర్డీ సాయిబాబాను దర్శించుకోవడానికి విదేశాల నుంచి సైతం భక్తులు వస్తుంటారు. ఈక్రమంలోనే తమకు తోచినంత డబ్బును హుండీల్లో వేస్తుంటారు. బంగారు, వెండి ఆభరణాలను సైతం బాబాకు అప్పగించి మొక్కులు చెల్లించుకుంటారు. అయితే సాయి సంస్థాన్ ప్రతీవారం రెండు సార్లు హుండీలను లెక్కిస్తుంటుంది. ముఖ్యంగా మంగళ, శుక్ర వారాల్లో ఆలయ సిబ్బంది చేతనే ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. అయితే ఎప్పటిలాగే ఏప్రిల్ 25వ తేదీన కూడా ఉద్యోగులు హుండీలను లెక్కిస్తున్నారు. మరోవైపు అధికారులు సీసీటీవీని పరిశీలిస్తున్నారు. ఈ సమయంలోనే అక్కడే పని చేసే ఉద్యోగి బాలా సాహెబ్ నారాయణ్ గోండ్కర్ అనుమానాస్పదంగా వ్యవహరించ౦డాన్ని గుర్తించారు. అంతకు ముందు అతడు చేసిన హుండీ లెక్కింపు వీడియోలను సైతం పరిశీలించారు. దీంతో అతడు దొంగతనం చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా రూ.500 నోట్ల కట్టలను వీలు దొరికినప్పుడల్లా దోచేస్తూ.. డ్రెస్సు లోపల, తొడల కింద, నోట్ల లెక్కింపు యంత్రం వెనుక దాచి పెట్టినట్లు గుర్తించారు. ముఖ్యంగా ఏప్రిల్ 4, 8, 11వ తేదీల్లో లక్షన్నర వరకు దోచేసినట్లు గుర్తించారు. దీంతో వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. చేసిన దొంగతనం వీడియోలను చూపించి మరీ ఉద్యోగి బాలా సాహెబ్ నారాయణ్ గోండ్కర్‌ను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు. ఆపై పోలీసులకు కూడా అప్పజెప్పారు.అయితే ఈ దొంగతనం విషయం వెలుగులోకి రాగా.. అంతా ఆశ్చర్య పోతున్నారు. ముఖ్యంగా సాయి సంస్థాన్ హుండీ లెక్కింపు సమయంలో ఇలాంటివి జరగకుండా ఉండేందుకు గట్టి చర్యలు చేపడుతోంది. లెక్కింపు గదిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడమే కాకుండా.. అక్కడకు వచ్చే ఉద్యోగులు పాకెట్లు కూడా లేని బట్టలు ధరింపజేయిస్తోంది. అయితే లెక్కింపు చేయడానికి ముందు చేసిన తర్వాత సెక్యూరిటీ గార్డులు వారిని తనిఖీలు కూడా చేస్తుంటారు. ఇంతటి భద్రత ఉన్నప్పటికీ నారాయణ్ దొంగతనం చేయడంతో అంతా ముక్కున వేలేసుకుంటున్నారు.

## 70శాతం ముస్లిం మహిళల్లో విటమిన్-డీ లోపం..! అసలు కారణం ఏంటంటే..?



**న్యూఢిల్లీ-నవభూమి:** జౌన్‌పూం ్‌లోని ఉమానాథ్ సింగ్ అటానమస్ మెడికల్ కాలేజీ ఆర్థోపెడిక్స్ విభాగం చేసిన పరిశోధనలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. 70శాతం మంది ముస్లింలు విటామిన్-డీ లోపంతో బాధపడుతున్నారని.. మరో 30శాతం మంది హిందూ మహిళలు వెన్నునొప్పి, వివిధ ఎముకల సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు పరిశోధనలో గుర్తించారు. ఎముకల సాంద్రత తగ్గడం వల్ల పగుళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు తెలిపారు. మహిళలు సైతం ఈ విషయాన్ని గ్రహించరని.. కొన్ని సందర్భాల్లో ఎముకలు స్వయంచాలకంగా విరిగిపోతాయని తెలిపారు.ఉమానాథ్ సింగ్ అటానమస్ మెడికల్ కాలేజీ ఆర్థోపెడిక్స్ విభాగం సీనియర్ సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమేశ్ కుమార్ సరోజ్ మార్గదర్శకత్వంలో ఈ పరిశోధన 100 మంది హిందూ, 100 మంది ముస్లిం మహిళలపై నిర్వహించారు. పరిశోధన డేటా ప్రకారం.. పది నుంచి 20 సంవత్సరాల మధ్య వయసు గల 60 మందిపైగా ముస్లిం బాలికలు ఫ్యాక్చర్ సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అయితే, 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు గల దాదాపు 35 మంది మహిళలు ఎముక సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపారు.చాలా మంది మహిళలు ఆకస్మిక ఎముక పగుళ్ల సమస్యతో బాధపడుతున్నారని.. వైద్య పరిభాషలో దీన్ని ఆస్టియోమలేసియాగా పిలుస్తారని డేటా తెలిపింది. శరీరంలో విటమిన్ డీ పరిమాణం బాగా తగ్గిన సమయంలోనే ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. హిందూ మహిళల్లో ఈ సమస్య 70 శాతం తక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. దీనికి ప్రధాన కారణం గ్రామాల్లో నివసించే చాలా మంది హిందూ మహిళలు పొలాల్లో పనిచేస్తుండడం వల్ల తగినంత సూర్యరశ్మి శరీరంపై పడడమే దీనికి కారణం. దీనికి విరుద్ధంగా ముస్లిం మహిళలు ఎక్కువ సమయం బురా? ధరించడం వల్ల సూర్యరశ్మిని శరీరాన్ని కాకపోవడం వల్ల విటమిన్-డీ స్థాయి తగ్గుతుందని పరిశోధనలో తేలింది.డాక్టర్ సరోజ్ బృందం నిర్వహించిన ఈ అధ్యయనంలో ఆస్టియోమలేసియా రోగులకు సాధారణంగా వెన్నునొప్పి, కండరాల ఉద్రిక్తత, తిమ్మిర్లు, చిరాకు వంటి సమస్యలు ఉంటాయని గుర్తించారు. ఎముకలు బలహీనపడతాయి. చాలామంది సాధారణ ఆరోగ్య సమస్యలుగా భావిస్తారని, నొప్పుల నివారణకు మందులు లేదంటే మల్టీ విటమిన్లు వంటి మందులను మాత్రమే తీసుకుంటారని డేటా పేర్కొంది. ఎక్స్-రే, విటమిన్-డీ ప్రత్యేక పరీక్షలు చేసినప్పుడు అసలు వ్యాధి గుర్తించలేరన్నారు.సమస్య నుంచి బయపటపడేందుకు ఉదయం, సాయంత్రం తేలికపాటి సూర్యకాంతిలో వ్యాయామం చేయడం.. ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, పాలు తీసుకోవాలని నిపుణులు సూచించారు. అయితే, శీతల పానీయాలను ఎక్కువగా తీసుకోకూడదని చెబుతున్నారు. వాస్తవానికి శరీరంలో విటమిన్ డీ స్థాయి మిల్లీలీటర్‌కు 30 నుంచి 100 నానోగ్రాములు ఉండాలి. జౌన్‌పూర్‌లోని చాలా మంది మహిళల్లో, ఈ స్థాయి 20 కంటే తక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు.ఇది చాలా తీవ్రమైన పరిస్థితని.. ముస్లిం మహిళలు తీవ్రమైన ఎముకల సంబంధిత వ్యాధులతో ఎక్కువగా ప్రభావితమవుతున్నారని డేటా పేర్కొంది. 70 శాతం కంటే ఎక్కువ మంది ముస్లిం మహిళలు ఆస్టియోమలేసియా అనే వ్యాధితో బాధపడుతున్నారని పరిశోధనలో తేలింది. హిందూ మహిళల్లో ఈ సమస్య తక్కువగా ఉందని, ముస్లిం మహిళలు ఈ వ్యాధి బారినపడుతున్నారని ప్రొఫెసర్ డాక్టర్ ఉమేష్ కుమార్ సరోజ్ తెలిపారు.

## టీచర్‌పై కేసు లేదు .. సుప్రీంకోర్టు కీలక తీర్పు



**చెన్నై-నవభూమి:** విద్యార్థిని ఉపాధ్యాయుడు మందలించడం విద్యా విధానాల్లో భాగమని, అటువంటి చర్యలతో స్టూడెంట్ ఆత్మహత్య చేసుకుంటే అందుకు టీచర్‌ను శిక్షించలేమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఉపాధ్యాయుడు మందలించడం ఆత్మహత్యకు ప్రేరేపించడం కాదని తేల్చిచెప్పింది. ఈ మేరకు తమిళనాడులో ఓ ఉపాధ్యాయుడిపై నమోదైన ఆత్మహత్యకు ప్రేరేపిత కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. "విద్యార్థిని మందలించడం సహజ విద్యా విధానాల్లో భాగం.. అటువంటి చర్యల కారణంగా విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటే. ఉపాధ్యాయుడిని శిక్షించలేం" అని వ్యాఖ్యానించింది. ఈ మేరకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును రద్దుచేసింది.బాలికల హాస్టల్ ఇంఛార్జిగా ఉన్న ఉపాధ్యాయుడు.. బాధిత విద్యార్థినిని మందలించాడు. ఆ తరువాత రోజు ఆ విద్యార్థిని తన గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. టీచర్ మందలించడంతోనే తన స్నేహితురాలు ఆత్మహత్య చేసుకుందని మరో విద్యార్థిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆ టీచర్‌పై ఆత్మహత్యకు ప్రేరేపించినట్లు కేసు నమోదు చేశారు. తనపై పెట్టిన కేసును కొట్టివేయాలని కోరుతూ సదరు ఉపాధ్యాయుడు మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. అక్కడ వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. ఆరోపణలను కొట్టివేయడంలో నిరాకరించగా.. ఉపాధ్యాయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు.ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ అమానుల్లా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం.., హైకోర్టు తీర్పును రద్దు చేస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. "బాధితురాలిని ఉద్దేశపూర్వకంగా శిక్షించినట్టు ఎటువంటి ఆధారాలు లేవు. సాధారణ విద్యా వ్యవహారాల్లో భాగంగా మదలించడం ఆత్మహత్యకు పురికొల్పినట్టుగా భావించలేం. ఈ చర్య పాఠశాల నిర్వహణలో భాగమే. ఉపాధ్యాయుడి ఉద్దేశాన్ని నిరూపించే నిర్దిష్ట ఆధారాల్లేకుండా, అతడిపై కేసును కొనసాగించడం సముచితం కాదు" అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.ఆ ఉపాధ్యాయుడు తరఫున వాదనలు వినిపించిన లాయర్ "బాధిత విద్యార్థిపై వ్యక్తిగత ప్రతీకార ఉద్దేశ్యం లేదు. ఒక సంరక్షకుడిగా విద్యార్థిని బాగోగులు కోరే వ్యక్తిగా మాత్రమే మందలించారు' అని వివరించారు. ఈ వాదనలతో ఏకీభవించిన సుప్రీం కోర్టు ధర్మాసనం.. 'ఈ కేసు జోక్యం చేసేందుకు తగింది' కాదని వ్యాఖ్యానించింది. అనంతరం మద్రాస్ హైకోర్టు తీర్పును రద్దు చేసి ఉపాధ్యాయుడిపై కేసును కొట్టివేసింది. ఈ తీర్పు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ వర్గాలకు న్యాయ పరిరక్షణ కల్పించే దిశగా ఒక ఉదాహరణగా నిలవనుంది. ఇటీవల కాలంలో విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులు.. విద్యార్థులను మందలించడం ఒక నేరంగా చూస్తున్నారు. విద్యార్థి తప్పుచేస్తే దండించడం టీచర్ విధి. కానీ, ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉంది. సుప్రీంకోర్టు తాజా తీర్పు కొంత ఊరట కలిగించిందనే చెప్పాలి.

## మిలిటరీ క్యాంప్‌పై విరిగిపడ్డ కొండచరియలు



**సిక్కిం-నవభూమి:** ఈశాన్య రాష్ట్రం సిక్కిం లో ఘోర ప్రమాదం సంభవించింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షాలకు ఉత్తర సిక్కింలోని ఛతేన్ అనే ప్రదేశంలో మిలిటరీ క్యాంప్‌పై ) కొండచరిలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో కనీసం ముగ్గురు భద్రతా సిబ్బంది మరణించగా.. మరో ఆరుగురు గల్లంతయ్యారు.రక్షణ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ముగ్గరు ప్రాణాలు కోల్పోగా.. ఆరుగురి ఆచూకీ గల్లంతైంది. మరో నలుగురు ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద స్థలి నుంచి ముగ్గురి మృతదేహాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఆచూకీ గల్లంతైన వారికోసం సహాయక బృందాలు నిర్విరామంగా శ్రమిస్తున్నాయని రక్షణశాఖ అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈశాన్య రాష్ట్రాల్లో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. సిక్కిం, అస్సాం, మణిపుర్, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాల్యాండ్, మేఘాలయలో గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలకు ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నారు. కొన్ని చోట్ల వరదలు పోటెత్తుతున్నాయి. వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో కనీసం 34 మంది మరణించారు. మరోవైపు ఈశాన్య రాష్ట్రాల్లో నేడు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

## ఎన్సీపీకి నాగాలాండ్‌లో భారీ ఎదురుదెబ్బ



**ముంబై-నవభూమి :** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)కి నాగాలాండ్‌లో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు అధికార నేషనలిస్ట్ డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీలో చేరారు. ఈ విలీనంతో 60 మంది సభ్యులున్న అసెంబ్లీలో సీఎం నెఫ్యూ రియో నేతృత్వంలోని ఎన్‌డీపీపీ బలం 25 నుంచి 32కి చేరి శాసనసభలో పూర్తి మెజారిటీని సాధించింది. శరద్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చీలిక తర్వాత, నాగాలాండ్ యూనిట్ అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి మద్దతు ఇచ్చింది.



# దోమలను పారద్రోలే మొక్కలు ఇవే..





వానాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. సాయంత్రం కాగానే గుంపులుగా దోమలు ఇంట్లోకి వచ్చేస్తూ ఉంటాయి. ఇవి రాత్రిపూట నిద్రపోనివ్వవు. వీటివల్ల పలు రకాల వ్యాధులు కూడా సోకుతాయి. దోమలను నివారించేందుకు ఇంటి చుట్టూ కొన్ని రకాల మొక్కలు పెంచితే సరిపోతుంది అంటున్నారు నిపుణులు. ఇంటి ప్రధాన ద్వారానికి ఎదురుగా తులసి మొక్కను ఏర్పాటు చేస్తే దోమలు లోనికి రావు. బాల్కనీలు, కిటికీల గోడల మీద కూడా చిన్న కుండీల్లో తులసి మొక్కను పెంచవచ్చు. ఇంటి పరిసరాల్లో యూకలిప్టస్, నీలగిరి మొక్కలు పెంచితే మంచి ప్రయోజనం కనిపిస్తుంది. ఈ మొక్కలు విడుదల చేసే ఘాటైన వాసనలకు దోమలు నశించిపోతాయి.

చాలామంది దోమలు వచ్చే సమయానికి ఇంటి తలుపులు మూసేస్తూ ఉంటారు. అయినప్పటికీ బాల్కనీలు, కిటికీల నుంచి దోమలు ఇంట్లోకి వచ్చేస్తూ ఉంటాయి. ఇలాంటప్పుడు ఆ ప్రదేశాల్లో వెడల్పాటి కుండీలు ఏర్పాటు చేసి పుదీనా, నిమ్మ గడ్డి, రోజ్‌మేరీ, లావెండర్, బంతిపూల మొక్కలు పెంచాలి. ఈ మొక్కల ఆకులు, పూల నుంచి వెలువడే సువాసనలు సరిపడక దోమలు దూరంగా పారిపోతాయి. ఈ మొక్కల కుండీలను ఇంట్లో అమర్చుకుంటే దోమలన్నీ బయటికి వెళ్లిపోతాయి. సిట్రోనెల్లా అనేది ఓ గడ్డి మొక్క. ఇది సుగంధాన్ని వెదజల్లుతుంది. ఈ మొక్కని కిటికీల దగ్గర, ఇంటి చుట్టూ గోడల వెంబడి పెంచితే దోమలు దూరంగా వెళ్లిపోతాయి. దోమలు ఎక్కువగా తిరిగే ప్రదేశంలో వెల్లుల్లి మొక్కను పెంచితే పది రోజుల్లో

# వందేళ్లలో ఒక్కరే!




అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీ (ఏఎంయూ)... దేశంలోని అతి పురాతన విశ్వవిద్యాలయాల్లో ఒకటి.
వందేళ్లు దాటిన ఈ వర్సిటీ చరిత్రలో తొలిసారి ఒక మహిళ వైస్‌చాన్స్‌లర్ అయ్యారు.
ఏఎంయూలో విభిన్న హోదాల్లో సేవలందించిన ఆమె... నేడు అదే విద్యాలయం అత్యున్నత పదవిని అలంకరించారు.
**ప్రొఫెసర్ నయీమా ఖాతూన్** విజయవంతమైన ప్రయాణం ఇది...

వైస్ ఛాన్సలర్ నియమితులు కావడానికి ముందు నయీమా ఖాతూన్... అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీ (ఏఎంయూ) మహిళా కళాశాలకు ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. పొలిటికల్ సైకాలజీలో పీహెచ్‌డీ పట్టా పొందిన ఆమె... ఢిల్లీలోని 'సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్', ఏఎంయూల్లో పని చేశారు. ఏడాదిపాటు రువాండాలోని 'నేషనల్ యూనివర్సిటీ'లో బోధించారు. అమెరికాలోని 'లూయిస్ విల్లే యూనివర్సిటీ', రొమానియా 'అల్బా లూలియా', బ్యాంగ్‌కాక్ 'చులాలాంగ్‌కోర్న్ యూనివర్సిటీ' తదితర విద్యాలయాలను సందర్శించారు. పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో ప్రసంగించారు. ప్రముఖ జర్నల్స్‌లో ఆమె పరిశోధనా పత్రాలు ఎన్నో ప్రచురితమయ్యాయి. ఒడిశాలో పుట్టి పెరిగిన నయీమా... విద్యార్థి దశ నుంచీ చదువులో ముందుండేవారు. పట్టుదలగా ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశారు. పీహెచ్‌డీ తరువాత ఏఎంయూలోని అదే విభాగం(1988)లో లెక్చరర్‌గా కెరీర్ ప్రారంభించారు. పదేళ్లకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 2006లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. 2014లో మహిళా కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యే సమయానికి ఆమె సైకాలజీ విభాగానికి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. దాంతోపాటు వర్సిటీ 'సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ కెరీర్ ప్లానింగ్'కు డైరెక్టర్‌గా సేవలు అందించారు.

ఆచార్యులుగానే కాకుండా రచయితగా, పరిశోధకురాలిగా నయీమా ఖాతూన్ సుపరిచితురాలు. ఆమె రచనలు పలు జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఆరు పుస్తకాలు రాశారు. క్లినికల్, హెల్త్, అప్లైడ్ సోషల్, స్పిరుట్యువల్ సైకాలజీల్లో స్పెషలైజేషన్ చేశారు. నైమా నిరుపమాన సేవలకు గానూ 'పాపా మియా పద్మభూషణ్ బెస్ట్ గర్ల్ అవార్డ్'ను అందుకున్నారు.

1875లో 'మహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజీ'గా స్థాపితమైన విద్యా సంస్థ... 1920లో 'అలీఘడ్ ముస్లిమ్ యూనివర్సిటీ'గా రూపాంతరం చెందింది. 2020 సెప్టెంబర్‌లో ఏఎంయూ వందేళ్లు పూర్తి చేసుకుంది. ఇన్నేళ్లలో వర్సిటీకి వీసీగా వ్యవహరించిన మహిళ లేరు. ఆ లోటును నయీమా ఖాతూన్ భర్తీ చేశారు. 1920లో బేగమ్ సుల్తాన్ జహాన్ ఏఎంయూ చాన్స్‌లర్‌గా నియమితులయ్యారు. ఆమె తరువాత ఏ మహిళా ఆ హోదాను అలంకరించలేదు.

ఇదిలావుంటే... నయీమా ఖాతూన్ భర్త ప్రొఫెసర్ మొహమ్మద్ గుల్రెజ్ మొన్నటివరకు వర్సిటీ తాత్కాలిక వీసీగా బాధ్యతలు నిర్వర్తించారు. యూపీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గత వీసీ తారిక్ మన్సూర్ తన పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి ఆ పోస్టు ఖాళీగా ఉంది. ఆ పోస్టు భర్తీ కోసం రూపొందించిన ఐదుగురి జాబితాలో నయీమా ఖాతూన్ కూడా ఉన్నారు. మొత్తం 36 మంది దరఖాస్తు చేసుకోగా... అందులో వడపోసి ఐదుగురిని ఎంపిక చేసింది వర్సిటీ పాలక మండలి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి అధికారిక ముద్ర రాగానే కేంద్ర విద్యా శాఖ నయీమా ఖాతూన్‌ను వీసీగా ప్రకటించింది. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో అనుమతి కోసం ఈసీకి లేఖ రాసింది. ఇందులో రాజకీయ ప్రయోజనాలు లేవని భావించిన ఈసీ... వర్సిటీ వీసీ నియామకానికి ఆమోద ముద్ర వేసింది. అలా శతాబ్దానికి పైగా చరిత్ర గలిగిన విశ్వవిద్యాలయానికి నయీమా మొట్టమొదటి మహిళా వైస్‌చాన్స్‌లర్ అయ్యారు. నవ అధ్యాయానికి నాంది పలికారు.

1875లో 'మహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజీ'గా స్థాపితమైన విద్యా సంస్థ... 1920లో 'అలీఘడ్ ముస్లిమ్ యూనివర్సిటీ'గా రూపాంతరం చెందింది. 2020 సెప్టెంబర్‌లో ఏఎంయూ వందేళ్లు పూర్తి చేసుకుంది. ఇన్నేళ్లలో వర్సిటీకి వీసీగా వ్యవహరించిన మహిళ లేరు. ఆ లోటును నయీమా ఖాతూన్ భర్తీ చేశారు.

# 'స్కై ఫుడ్ హవా!'
## మబ్బుల మధ్య మజిలీ మెనూ

ఫ్యాషన్‌లోనే కాదు ఫుడ్‌లోనూ ఎప్పటికప్పుడు ట్రెండ్ మారిపోతూనే ఉంటుంది. ఒక్కోసారి ఒక్కోరకం ఆహారం జనాన్ని అమితంగా ఆకట్టుకుంటూ ఉంటుంది. ఇక, ఇప్పుడు స్కై ఫుడ్ ట్రెండ్‌ది హవా! నీలాకాశం, తెల్లటి మబ్బులు, కాస్తంత పచ్చదనం%‰% మనం తినే పదార్థాల్లో ప్రతిబింబించడం దీని ప్రత్యేకత. చూసేందుకు విభిన్నంగా కనిపించే స్కై ఫుడ్, నాలుకకీ నచ్చుతున్నదని చెబుతున్నారు కొత్త రుచుల ప్రియులు.

%ఆకాశం మబ్బులు అందానికి వేదికలు. దానికి కాసింత పచ్చదనమూ తోడైతే ఆ దృశ్యం కళ్లకు పండుగే. అంత అందమైన కాంబినేషన్‌ను ఆహారంలో చేర్చి ప్రకృతి ప్రియుల్ని, భోజన ప్రియులుగా మార్చేస్తున్నది స్కై ఫుడ్ లేదా స్కై థీమ్డ్ ఫుడ్. టీ, మిల్క్‌షేక్ మొదలుకుని కేకులు, పేస్ట్రీల దాకా అన్నిటా ఈ ట్రెండ్ ఇప్పుడు సందడి చేస్తున్నది.

**రంగు ఇలా**

మన ఆహారంలో సాధారణంగా పసుపు, తెలుపు, ఎరుపు, గులాబీ, ఆకుపచ్చలాంటి రంగులు, వాటి మిశ్రమ వర్ణాలు కనిపిస్తుంటాయి. కానీ నీలం రంగు కనిపించడం కాస్త అరుదనే చెప్పాలి. అయితే స్కై ఫుడ్ ట్రెండ్‌లో మాత్రం ఆకాశనీలపు వర్ణమే ప్రధానం. అందుకోసం షెఫ్‌లు నీలం రంగులో ఉండే శంఖుపూలను, ఆ పూలపొడిని వాడుతున్నారు. దాన్నే బ్లూ మాచా అనీ బటర్ ఫ్లై పీ ఫ్లవర్ పౌడర్ అనీ పిలుస్తున్నారు. ఇది ఆహారానికి ప్రకృతి సిద్ధమైన నీలం రంగును ఇస్తుంది. అలాగే మనం సూపర్ ఫుడ్‌గా చెప్పుకొనే సముద్రనాచు స్పిరులినాతో కూడా ఈ నీలం మ్యాజిక్‌ను చేస్తున్నారు. వీటిని ఎందులో ఎంత మోతాదులో కలుపుతున్నాం, ఏ పదార్థాల్లో కలిపి వాడుతున్నాం అన్నదాన్ని బట్టి నీలంలో లేత నుంచి ముదురు వర్ణాలు వస్తుంటాయి.

%పాలతో లేదా క్రీమ్‌తో కలిపినప్పుడు ఇది అచ్చంగా ఆకాశనీలంలో ఉంటుంది. ఇక మబ్బుల కోసం క్రీమ్, యోగర్ట్‌లాంటి వాటిని, ఆకుపచ్చ రంగు కోసం బెర్రీలు, అవకాడో తదితరాలనూ వాడుతున్నారు. మిల్క్‌షేక్, లాటె తదితరాల్లో మబ్బులు కనిపించడం కోసం పారదర్శక గ్లాసుకు క్రీమ్‌ను మబ్బుల ఆకృతి వచ్చేలా రాసి లోపల సంబంధించిన ద్రవం పోస్తున్నారు. రకరకాల టెక్నిక్‌ల ద్వారా కేక్, పుడ్డింగ్, పేస్ట్రీ, ఐస్‌క్రీమ్ ఇలా అన్నిటిలోనూ మబ్బుల్ని చేర్చి చప్పరించేస్తున్నారు. ఆకాశాన్ని ఆరగించేయాలన్న సరదా ఆలోచన మీకూ వస్తే నెట్టింట్లో బోలెడు రెసిపీలున్నాయి. ఓసారి ట్రై చేసేయండి!






# అంజలి సూద్‌కి హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఘన గౌరవం

భారత సంతతికి చెందిన అంజలి సూద్‌ను హార్వర్డ్ విశ్వవిద్యాలయం 'బోర్డ్ ఆఫ్ ఓవర్సీర్స్' సభ్యురాలిగా నియమించడంపై నెటిజన్లు ఆసక్తిగా ఉన్నారు. ట్యూబి సీఈఓగా ఉన్న ఆమె, గతంలో ప్రముఖ కంపెనీల్లో కీలకపాత్రలు నిర్వహించారు.
€yîT |ŸjáTq+ dŸeTTq•Ôá+
అంజలి సూద్... భారత సంతతికి చెందిన ఈ అమెరికన్ గురించి ఇప్పుడు నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు. కారణం... ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయం... 'బోర్డ్ ఆఫ్ ఓవర్సీర్స్' (పర్యవేక్షక మండలి) సభ్యురాలిగా ఆమెను ఎంపిక చేయడం.
అమెరికా ఓటీటీ 'ట్యూబి' సీఈఓగా ఉన్న అంజలి... గతంలో విమియో, అమెజాన్ తదితర



ప్రముఖ కంపెనీల్లో ఉన్నత హోదాల్లో పని చేశారు. వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కించి... లాభాల బాట పట్టించారు.
'విద్యాశక్తి ద్వారా అమ్మానాన్నలు నా గురించి కన్న కలలను నిజం చేశాను. దాన్ని రేపటి తరానికి అందించాలని కోరుకొంటున్నాను' అంటున్న 41 ఏళ్ల అంజలి విజయ ప్రస్థానం ఇది.
అమెరికాలో ప్రస్తుతం అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం... హార్వర్డ్ విశ్వవిద్యాలయం మధ్య వివాదం తీవ్రస్థాయికి వెళ్లింది. ఈ తరుణంలో అంజలి వర్సిటీ 'బోర్డ్ ఆఫ్ ఓవర్సీర్స్' సభ్యురాలిగా ఎంపిక కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పదవిలో ఆమె రెండేళ్లు కొనసాగుతారు. 'బోర్డ్ ఆఫ్ ఓవర్సీర్స్'... హార్వర్డ్ రెండో అత్యున్నత పాలకమండలి. లిబరల్ పార్టీ నాయకుడిగా ఎన్నికైన మార్క్ కార్నే బోర్డులో తన సభ్యత్వానికి రాజీనామా చేయడంతో, ఆ ఖాళీని అంజలితో భర్తీ చేసింది వర్సిటీ. ఆమె హార్వర్డ్ పూర్వ విద్యార్థిని కూడా.

**అదే వర్సిటీలో...**

అంజలిది అమెరికాలో స్థిరపడిన పంజాబీ కుటుంబం. డెట్రాయిట్‌లో పుట్టిన ఆమె... ఫ్లింట్ నగరంలో పెరిగారు. పద్నాలుగేళ్ల వయసులో 'ఫిలిప్స్ అండోవర్ అకాడమీ'లో చదివేందుకు మసాచుసెట్స్ వెళ్లారు. 2005లో పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం నుంచి ఫైనాన్స్ అండ్ మేనేజ్‌మెంట్‌లో బీఎస్సీ పూర్తి చేశారు. 2011లో హార్వర్డ్ వర్సిటీ నుంచి ఎంబీఏ పట్టా పొందారు. ఇప్పుడు అదే వర్సిటీ పాలక మండలిలో కీలక బాధ్యతలు చేపట్టారు.

**ఉన్నత హోదాలు...**

బీఎస్సీ అవ్వగానే ఉద్యోగ జీవితంలోకి ప్రవేశించిన అంజలి కెరీర్ వాయు వేగంతో దూసుకుపోయింది. 2005- 2014 మధ్యకాలంలో ఆమె సాజెంట్ అడ్వైజర్స్, టైమ్ వార్నర్, అమేజాన్‌లలో ఫైనాన్స్, మీడియా విభాగాల్లో పని చేశారు. తరువాత 'విమియో' గ్రూప్‌లో గ్లోబల్ మార్కెటింగ్ హెడ్‌గా బాధ్యతలు చేపట్టారు. మూడేళ్లు తిరక్కుండానే ఆ కంపెనీకి సీఈఓ అయ్యారు. అంజలి సారథ్యంలో కంపెనీ కంటెంట్ ప్రొడక్షన్ నుంచి కంటెంట్ క్రియేటర్లకు సాఫ్ట్‌వేర్ టూల్స్ అందించే స్థాయికి ఎదిగింది. ఎన్నడూ చూడని లాభాలను ఆర్జించింది. ప్రత్యక్ష ప్రసారాలకు ఉద్దేశించిన 'లైవ్‌స్ట్రీమ్', వీడియో ఎడిటింగ్ కోసం తెచ్చిన 'మ్యాజిస్టో' యాప్‌లతో పాటు 'వైర్‌మ్యాక్స్', విబ్బిట్జ్' సాఫ్ట్‌వేర్ స్టార్టప్‌లను 'విమియో' సొంతం చేసుకోవడంలో అంజలిదే ప్రముఖ పాత్ర.

**కొత్త బాధ్యతలు...**

తాజాగా హార్వర్డ్ వర్సిటీ బోర్డ్ ఆఫ్ ఓవర్సీర్స్‌కు ఎంపిక కావడంతో తన కల నెరవేరిందంటారు అంజలి. 'మా అమ్మానాన్న నా గురించి ఎన్నో కలలు కన్నారు. విద్యాశక్తి ద్వారా ఆ కలలను నేను సాకారం చేయగలిగాను. దీన్ని తరువాతి తరాలవారికి అందించాలనేది నా సంకల్పం' అంటున్న అంజలి... హార్వర్డ్ అందుకు సరైన వేదికగా భావిస్తున్నారు. అంతేకాదు... ఆమె ప్రస్తుతం 'సిరియస్ ఎక్స్‌ఎమ్, డోల్బీ లేబరెటరీస'కు బోర్డు మెంబర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. 'చేంజ్ డాట్ ఓఆర్జీ'కి చైర్మన్‌గా ఉన్నారు.

**అందరిలో ఆసక్తి...**

హార్వర్డ్‌లో జరిగిన నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్న విదేశీ విద్యార్థుల సమాచారం ప్రభుత్వానికి ఇచ్చేందుకు వర్సిటీ నిరాకరించడాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా పరిగణిస్తున్నారు. దీంతో అటు వర్సిటీకి, ఇటు ట్రంప్ ప్రభుత్వానికి మధ్య విభేదాలు తలెత్తాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో వర్సిటీ పాలక మండలిలో అంజలి కీలక బాధ్యతలు చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆమె కార్యాచరణ ఎలా ఉంటుందనేదానిపై అందరిలో ఆసక్తి నెలకొంది.

**అవార్డులు ఎన్నో...**

ప్రముఖ బిజినెస్ మ్యాగజైన్ 'ఫార్చ్యూన్ 40 అండర్ 40' జాబితాలో చోటు దక్కించుకున్న అంజలి ఎన్నో అవార్డులు, గౌరవ సత్కారాలు అందుకున్నారు. 2019లో ఆమెకు 'న్యూయార్క్ ఉమెన్ ఇన్ ఫిలిమ్ అండ్ టెలివిజన్' అవార్డు లభించింది. గత సంవత్సరం 'ది హాలీవుడ్ రిపోర్టర్' ప్రకటించిన వినోద రంగంలో అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో అంజలికి చోటు దక్కింది. అంచెలంచెలుగా ఎదుగుతూ కెరీర్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకున్న ఆమె నికర ఆదాయం దాదాపు రూ.73 కోట్లు. ఇదంతా వివిధ కంపెనీలకు అందించిన సేవల ద్వారా పొందిన ప్రతిఫలం. సాధించాలన్న పట్టుదల, బలమైన సంకల్పం ఉంటే ఏ లక్ష్యం పెద్దది కాదని అంజలి నిరూపించారు. కలలను ఛేదించి... భావితరాలకు స్ఫూర్తిమంత్రం అయ్యారు.

**విజయ పరంపర...**

దాదాపు పదేళ్లపాటు విమియో విజయాల్లో భాగస్వామి అయిన అంజలి... 2023లో కంపెనీ నుంచి తప్పుకున్నారు. ఆ వెంటనే ఫాక్స్ కార్పొరేషన్ నుంచి ఆమెకు పిలుపు వచ్చింది. దాని అనుబంధ సంస్థ అయిన 'ట్యూబి' సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. అమెరికాలో ఉచితంగా సినిమాలు, టీవీ షోలు అందించే ఓటీటీ వేదిక ఇది. అంజలి చేరికతో కంపెనీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. నెలకు దాదాపు పది కోట్ల మంది దీన్ని ఉపయోగిస్తున్నారంటే... అందులో ఆమె కృషి గురించి ప్రధానంగా చెప్పుకోవాలి.

**- సహాయ**

# రుచికి తోడు అందం - శాండ్‌విచ్‌లలో కొత్త శైలి



**మనం సాధారణంగా శాండ్‌విచ్‌లు చేసుకుని తింటూ ఉంటాం. ఇంటికి అతిథులు వచ్చినప్పుడు మాత్రం వాటిని అందంగా రూపొందించి చక్కగా పళ్లెంలో అమర్చాలని అనుకుంటాం. చూడగానే ఆకట్టుకునేలా శాండ్‌విచ్‌లను ఎలా తయారుచేయాలో తెలుసుకుందాం...**

ఒక బ్రెడ్‌ను తీసుకుని రెండు త్రిభుజాకారపు ముక్కలుగా కోయాలి. రెంటినీ ఒకదాని పక్కన మరోదాన్ని కాస్త ఎడంగా పెట్టాలి. వీటిపైన పాలకూర ఆకును పెట్టాలి. దీనిమీద టమాటా ముక్కలు, ఛీజ్ తురుం, కొత్తిమీర చీలికలు, ఇతర కూరగాయల ముక్కలు (కేరట్, కీరా, బీట్‌రూట్ లాంటివి) అమర్చాలి.
ఈ రెండు త్రిభుజాకారపు బ్రెడ్ ముక్కలను ఒకదానితో మరోదాన్ని మూసివేయాలి. లోపల ఉన్న కూరగాయల ముక్కలు పడిపోకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఒక పొడవాటి ప్లాస్టిక్ కవర్‌తో ఈ రెండు ముక్కలను కలిపి చుట్టాలి.
ఒక శాండ్‌విచ్ పేపర్‌ను తీసుకుని పొడవాటి దీర్ఘచతురస్రాకారంలో కత్తిరించాలి. ఈ పేపర్‌తో ముందుగా తయారుచేసుకున్న శాండ్‌విచ్‌ను కోన్ మాదిరి చుట్టాలి. తరవాత ఒక పళ్లెంలో జాగ్రత్తగా పెట్టాలి. శాండ్‌విచ్ పేపర్‌మీద సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఏదైనా రాయవచ్చు. పళ్లెంలో ఖాళీ ఉన్నట్లయితే కూరగాయల ముక్కలను అందమైన ఆకృతుల్లో పేర్చవచ్చు. అవసరమైతే మొలకలు, డ్రైఫ్రూట్స్ కూడా చేర్చవచ్చు.



# ఎండుద్రాక్ష నీళ్ల మాయాజాలం

**డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచివి. అందుకే చాలామంది ఉదయాన్నే నానబెట్టిన బాదం, ఎండుద్రాక్ష తింటుంటారు. అయితే పరగడుపున నల్ల ఎండుద్రాక్ష నీళ్లను తాగడం వలన కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం..**

ఈ నీళ్లలో ఫైబర్ ఉంటుంది. అది అజీర్తి సమస్యలను దూరం చేస్తుంది.
ఈ నీళ్లలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది.
ఈ నీళ్లలో సహజసిద్ధంగా ఉండే చక్కెర, కార్బోహైడ్రేట్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి.
ఈ నీటిలో ఐరన్, విటమిన్ బి కాంప్లెక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తహీనత దరిచేరకుండా చేస్తాయి.
ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం బీపీని నియంత్రిస్తాయి. చెడు కొలె స్ట్రాల్‌ను తగిస్తాయి. దాంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.
ఈ నీళ్లలో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించి చర్మ సమస్యలను దూరం చేస్తాయి
10- 15 నల్ల ఎండు ద్రాక్షలను తీసుకుని నీళ్లతో బాగా కడిగాలి. ఇప్పుడు వాటిని ఓ గ్లాసుడు మంచి నీళ్లలో వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం పరగడుపున ఆ నీటిని తాగేయాలి. నానబెట్టిన ఎండుద్రాక్షలను కూడా తినేయవచ్చు.





నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ మంగళవారం 03 । జూన్ । 2025

# పెళ్లిపై క్లారిటీ ఇచ్చిన నారా రోహిత్



హీరో నారా రోహిత్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారు. చాలా కాలం తర్వాత 'భైరవం' సినిమాతో ప్రేక్షకులను పలకరించిన ఆయన, ఈ సినిమా సక్సెస్ మీట్‌లో తన పెళ్లి గురించి ఓ తీపి కబురు చెప్పారు. తాను హీరోయిన్ సిరితో తన పెళ్లి అక్టోబర్ లో జరుగుతుందని అధికారికంగా ప్రకటించారు.నారా రోహిత్, సిరి కొంతకాలంగా ప్రేమలో ఉన్నారు. వీరిద్దరి నిశ్చితార్థం గతేడాది అక్టోబర్‌లో జరిగింది. వాస్తవానికి, వీరి వివాహం గత డిసెంబర్‌లోనే జరగాల్సి ఉండగా, అనుకోని విషాదం చోటుచేసుకుంది. నారా రోహిత్ తండ్రి రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో పెళ్లి వాయిదా పడింది.ఈ విషయంపై 'భైరవం' చిత్ర విజయోత్సవ సభలో స్పందించిన నారా రోహిత్, "మా నాన్నగారు రామ్మూర్తి నాయుడు సంవత్సరికం పూర్తయిన తర్వాత, ఈ ఏడాది అక్టోబర్‌లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం" అని తెలిపారు. దీంతో అభిమానుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.సిరి విషయానికొస్తే... ఆమె తెలుగు అమ్మాయి. స్వస్థలం రెంటచింతల. ఆస్ట్రేలియాలో ఆమె ఉన్నత విద్యను అభ్యసించారు.

నారా రోహిత్, సిరి కలిసి 'ప్రతినిధి 2' సినిమాలో నటించారు. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే వీరి మధ్య స్నేహం చిగురించి, అది ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల పెద్దలను ఒప్పించి వీరు ఒక్కటి కాబోతున్నారు. సిరి ప్రస్తుతం పవన్ కల్యాణ్ నటిస్తున్న 'ఓజీ' సినిమాలో కూడా ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు.

నవచిత్ర



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.. పవన్ కల్యాణ్ పోస్టు వైరల్




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలంగాణపై తనకున్న ప్రేమను మరోసారి చాటుకున్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తనదైన శైలిలో తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఇప్పుడు ఈ పోస్టు నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఆయన ఏమని పోస్టు చేశారంటే..జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల, నాకు పునర్జన్మను ఇచ్చిన నేల, నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల, నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ. మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు, దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా, విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని రంగాలలో సంక్షేమాభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# హీరోయిన్లు అవకాశాలకు తగ్గట్లు మారాలి..!
## విద్యాబాలన్ ఆసక్తికర వ్యాఖ్యలు..!



బాలీవుడ్ నటి విద్యా బాలన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 సంవత్సరాలు అయినా.. ఇప్పటికీ తనదైన అభినయంతో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటూ వస్తున్నది. హిందీతో పాటు బెంగాలీ, మలయాళం, తమిళ భాషల్లోనూ తన ప్రతిభను చాటిన ఆమె.. 2019లో తెలుగు సినీరంగంలోకి 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'జటాధర' అనే సినిమాలో ఓ ముఖ్యపాత్రలో కనిపించనున్నారు.సూపర్ స్టార్ రజనీకాంత్‌తో ఓ చిత్రంలో నటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కెరీర్ పరంగా బిజీగా ఉండే విద్యా బాలన్ తన అభిప్రాయాలను కూడా నిర్భయంగా వ్యక్తపరుస్తూ వస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. సినీ పరిశ్రమలో మార్పులు అనివార్యమని, కాలానుగుణంగా నటీనటులూ మారాలని ఆమె సూచించారు. ముఖ్యంగా హీరోయిన్లు అవకాశాలను బట్టి తమను తాము కొత్తగా ఆవిష్కరించుకుంటూ ఉండాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు.అప్పుడే వారు దీర్ఘకాలం పరిశ్రమలో కొనసాగగలరని.. లేకపోతే అభిమానులకు దూరవుతారని.. ఫేడవుట్ అవుతారని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, చిన్నతనంలో తాను చాలా అల్లరి చేసేవాడినని, రాత్రిళ్లు మేలుకొని ఉండటం తన అలవాటని, ఆ అలవా టును విడిచిపెట్టడం పెద్ద సవాలుగా మారిందని చెప్పారు. సినిమాలు తన జీవితంలో కీలకపాత్ర పోషించాయని, అవే తనను పూర్తిగా మార్చేశాయని వెల్లడించారు. పెళ్లి తర్వాత కూడా సినిమాలలో కొనసాగడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు.

# హీరోయిన్లు ఆటబొమ్మలు కాదు



నిత్యామీనన్‌కి కోపం వచ్చింది. తన సోషల్ మీడియా ద్వారా నెటిజన్స్‌కి లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేసింది. వివరాల్లోకెళ్తే.. రీసెంట్‌గా ఈ అందాలభామ ఓ సినిమా వేడుకకు హాజరైంది. అక్కడ ఓ అభిమాని నిత్యకు షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి ట్రై చేశాడు. కానీ నిత్యామీనన్ మాత్రం అతనికి షేక్‌హ్యాండ్ ఇవ్వకుండా, నమస్కారం చేసి, 'నాకు జలుబు చేసింది..' అని తప్పుకుంది. కానీ డయాస్ మీదకు వెళ్లగానే అక్కడున్న హీరోకు హగ్ ఇచ్చేసింది.ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ నెటిజన్లు నిత్యామీనన్‌ని ఓ రేంజ్‌లో ట్రోల్ చేశారు. దాంతో ఈ బొద్దుగుమ్మకు చిర్రెత్తుకొచ్చింది. వెంటనే తన సోషల్ మీడియా ద్వారా ఈ విషయంపై క్లారిటీ ఇస్తూ.. తన శైలిలో సమాధానమిచ్చింది. 'సినిమా హీరోయిన్లను సగటు మహిళల్లా చూడడం చాలామంది మగాళ్లకు తెలీదు. హీరోయిన్లంటే ఈజీగా టచ్ చేయొచ్చని అనుకుంటారు. సాధారణ మహిళలను ఎందుకు షేక్‌హ్యాండ్ అడగరు? మమ్మల్నే ఎందుకు అడుగుతారు? ఈజీగా ముట్టుకోడానికి హీరోయిన్లేమైనా ఆట బొమ్మలా? ' అంటూ ఫైర్ అయ్యింది నిత్యామీనన్.

# ఆ విషయంలో సామ్ బయటపడినట్టేనా?



స్టార్ హీరోయిన్ సమంత గత కొన్నాళ్లుగా ఏదొక విషయంలో వార్తల్లోనే నిలుస్తూనే ఉంది. రీసెంట్ గా నిర్మాతగా మారిన సమంత మొదటి సినిమా శుభంతోనే మంచి హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. అయితే గత కొన్నాళ్లుగా సమంత పర్సనల్ లైఫ్ విషయంలో కూడా పలు వార్తలొస్తున్నాయి. ఫ్యామిలీ మ్యాన్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో సమంత ప్రేమలో ఉందని, త్వరలోనే వారిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కూడా వార్తలొచ్చాయి. మిస్టర్ పర్ఫెక్ట్ కామెంట్ అయితే ఈ విషయంపై అటు సమంత కానీ, ఇటు రాజ్ కానీ ఎవరూ ఇప్పటివరకు ఓపెన్ అయి మాట్లాడింది లేదు. ఫ్యామిలీ మ్యాన్2 సిరీస్ తర్వాత నుంచి రాజ్ తో సమంతకు మంచి బాండింగ్ ఏర్పడిందనేది మాత్రమే బయటకు చెప్తూ వస్తున్నారు. ఇదిలా ఉంటే సమంత ఇక తన రిలేషన్‌షిప్ ను సీక్రెట్ ఉంచడం లేదని ఫ్యాన్స్ చెప్తున్నారు. దానికి కారణం సమంత రీసెంట్ గా తన సోషల్ మీడియాలో చేసిన పోస్ట్. సమంత తాజాగా తన ఇన్‌స్టా టైమ్ లైన్ లో రాజ్ నిడిమోరు మరియు తన ఫ్రెండ్ తో కలిసి పికిల్ బాల్ ఆడుతున్న పోస్ట్ ను షేర్ చేసింది. ఈ పోస్ట్ చూసిన తర్వాత ఆమె ఫ్యాన్స్ ఇకనైనా తమ బంధాన్ని అఫీషియల్ గా అనౌన్స్ చేసి బయట వస్తున్న వార్తలకు చెక్ పెట్టాల్సిన టైమ్ వచ్చిందని కామెంట్ చేస్తున్నారు. గతంలో కూడా సమంత తన సోషల్ మీడియా మంత్లీ ర్యాప్ ను షేర్ చేసింది. అందులో కూడా రాజ్ ఓ అందమైన ఫోటోలో కనిపించాడు. ఇప్పటికే సమంత, రాజ్ చాలా చోట్ల కలిసి కనిపించారు. రీసెంట్ గా ఇద్దరూ కలిసి గుడికి కూడా వెళ్లడంతో సమంత ఆధ్యాత్మికత ప్రభావం రాజ్ కు కూడా అంటుకుందని అందరూ అనుకున్నారు. నాగచైతన్య, సమంత విడిపోయిన తర్వాత చైతన్య మరో పెళ్లి చేసుకుని హ్యాపీ గా ఉన్న నేపథ్యంలో సమంత కూడా తన ఆనందాన్ని వెతుక్కోవాలని అందరూ అభిప్రాయపడుతున్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే సమంత ప్రస్తుం రక్త్ బ్రహ్మాండ్ తో పాటూ మా ఇంటి బంగారం అనే సినిమాల్లో నటిస్తోంది.

# శ్రీలీల.. ప్రీ బర్త్ డే సెలబ్రేషన్స్!



తెలుగు నాట శ్రీలీల అంటే తెలియని వారుండరు. ఇండస్ట్రీలోకి వచ్చిన రెండేండ్లోనే అగ్ర స్థానానికి దూసుకువచ్చింది. ఆపై చేతి నిండా సినిమాలతో ఫుల్ రైజింగ్‌లో ఉంది. ఇటీవలే హిందీలోను అడుగు పెట్టి తీరిక లేకుండా గడుపుతోంది.

అయితే మరో రెండు వారాల్లో జూన్14న శ్రీలీల పుట్టిన రోజు ఉండగా వారి ఇంట ఇప్పటి నుంచే హాడావుడి మొదలైంది. ప్రీ బర్త్ డే అంటూ సెలబ్రేషన్స్ స్టార్ట్ చేసి జన్మదిన వేడుకలకు కొత్త భాష్యం చెప్పారు.

ఇది చూసిన వారంతా ఇదేందయ్యా ఇది ఎప్పుడు చూడలే.. పుట్టిన రోజుకు కూడా ప్రీ బర్త్‌డే సంబురాలు చేసుకుంటారా అనుకుంటూ నోరెళ్ల బెడుతున్నారు. ఇకపై చాలామంది ఈ వేడుకలను ఫాలో అయ్యేలా కొత్త ట్రెండ్ క్రియేట్ చేసింది.

ఇదిలాఉంటే ప్రస్తుతం శ్రీలీల తెలుగులో ఉస్తాద్ భగత్ సింగ్, అఖిల్ లెనిన్, రవితేజ మాస్ జాతర, తమిళంతో పరాశక్తి, హిందీలో రెండు చిత్రాలు చేస్తోంది.







# గెలిచినా సంతోషంగా లేని అయ్యర్.. రీజన్ తెలిస్తే షాకే!




**న్యూఢిల్లీ-నవభూమి:** పంజాబ్ కింగ్స్ సారథి శ్రేయస్ అనుకున్నది సాధించాడు. ఆ టీమ్‌ను ఐపీఎల్-2025 ఫైనల్స్‌కు తీసుకెళ్లాడు. 5 సార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్‌ను మట్టికరిపించడంలో కీలక పాత్ర పోషించాడు. పంజాబ్ కెప్టెన్‌గా చార్జ్ తీసుకున్న తొలి సీజన్‌లోనే ఫైనల్‌కు చేర్చి అభిమానుల్లో సంతోషం నింపాడు. అయితే అతడు మాత్రం ఆనందంగా కనిపించడం లేదు. దీంతో అసలు అయ్యర్‌కు ఏమైంది.. అతడు ఎందుకు ఇలా చేస్తున్నాడని చాలా మంది అభిమానులు టెన్షన్ పడుతున్నారు. సెలబ్రేషన్స్ చేసుకోకపోవడానికి కారణం ఏంటో కనుక్కునే పనిలో పడ్డారు. మరి.. అయ్యర్ ఎందుకిలా వ్యవహరిస్తున్నాడో ఇప్పుడు చూద్దాం..ముంబైపై పంజాబ్ కింగ్స్ గెలవగానే ఆ జట్టు ఆటగాళ్లంతా స్టేడియంలోకి దూసుకొచ్చారు. ఒకర్నొకరు కౌగిలించుకున్నారు. ఈలలు వేస్తూ రచ్చ రచ్చ చేశారు. ట్రోఫీకి ఇంకా ఒక్క అడుగే దూరమంటూ అభిమానులకు సంజ్ఞలు చేశారు. అటు ఫ్యాన్స్ కూడా హిప్ హిప్ హుర్రే అంటూ సంబురాలు చేసుకున్నారు. అయితే పంజాబ్ సారథి అయ్యర్ మాత్రం సైలెంట్‌గా ఉండిపోయాడు. విన్నింగ్ షాట్ కొట్టాక సింపుల్‌గా హెల్మెట్ తీసి సహచర బ్యాటర్ స్టొయినిస్‌ను హగ్ చేసుకున్నాడు. ఎగరడం, దూకడం, అరవడం, పరిగెత్తడం లాంటివేమీ చేయలేదు. ఆ సమయంలో అతడి కళ్లలో ఇంకా ఏదో సాధించాలనే తపన, కసి కనిపించాయి. ఇది చూసిన నెటిజన్స్.. ట్రోఫీ కొట్టేదాకా విశ్రమించొద్దనే ఉద్దేశంతోనే అయ్యర్ అలా నిశ్శబ్దంగా ఉండిపోయాడని అంటున్నారు. కప్ గెలిచాకే అతడు సంబురాలు చేసుకుంటాడని చెబుతున్నారు. ఫైనల్ మ్యాచ్ నెగ్గే వరకు ఎదురు చూడండి.. అయ్యర్ సంబురాలు అంబరాన్ని అంటుతాయని కామెంట్స్ చేస్తున్నారు.

# ఆసీస్ రాక్షసుడి రిటైర్‌మెంట్.. ఇలా షాక్ ఇచ్చాడేంటి!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆస్ట్రేలియా పించ్‌హిట్టర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు అతడు వెల్లడించాడు. ఫైనల్ వర్డ్ అనే పాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతడు తన నిర్ణయాన్ని తెలిపాడు. వన్డే ప్రపంచ కప్-2027ని దృష్టిలో పెట్టుకొని ఈ డెసిషన్ తీసుకున్నానని.. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడం కోసం తాను వైదొలుగుతున్నట్లు మ్యాక్సీ పేర్కొన్నాడు. క్రికెట్ ఆస్ట్రేలియా చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీతో చర్చించిన తర్వాతే 50 ఓవర్ల ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పినట్లు 36 ఏళ్ల మ్యాక్స్‌వెల్ తెలిపాడు. అతడి రిటైర్‌మెంట్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా కూడా ధ్రువీకరించింది. మర్చిపోలేని ఇన్నింగ్స్..గ్లెన్ మాక్స్‌వెల్ 2012లో ఆస్ట్రేలియా జట్టు తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. 13 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో మ్యాచుల్లో ఒంటిచేత్తో కంగారూలకు అద్భుత విజయాలు అందించాడు. ముఖ్యంగా వన్డే వరల్డ్ కప్-2023లో ఆఫ్ఘనిస్థాన్ మీద అతడు ఆడిన ఇన్నింగ్స్ అయితే క్రికెట్ లవర్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోతుందని చెప్పొచ్చు. ఆ మ్యాచ్‌లో గాయంతో బాధపడుతూనే ఒంటికాలు మీద నిలబడి సిక్సుల వర్షం కురిపించాడు మ్యాక్సీ. అతడి కెరీర్‌లో ఇది హైలైట్ ఇన్నింగ్స్ అనే చెప్పాలి. మొత్తంగా 149 వన్డేల్లో 3990 పరుగులు చేశాడీ స్టార్ ఆల్‌రౌండర్. ఇందులో 4 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఆఫ్ స్పిన్నర్ అయిన మ్యాక్సీ.. 77 వికెట్లు కూడా తీశాడు.

నవక్రీడ

# చాహల్‌కు వికెట్.. గర్ల్‌ఫ్రెండ్ సెలబ్రేషన్స్ మామూలుగా



**న్యూఢిల్లీ-నవభూమి:** పంజాబ్ కింగ్స్ గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఎవరి అంచనాలకు అందని రీతిలో ముంబై ఇండియన్స్‌ను మట్టికరిపించింది. ఇరు జట్ల మధ్య జరిగిన ఐపీఎల్-2025 క్వాలిఫయర్-2 సమరంలో అయ్యర్ సేన 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో ఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. కప్పు కోసం రేపు రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది పంజాబ్. ఈ విక్టరీతో ఆ టీమ్ ఫ్యాన్స్ సంతోషంలో మునిగిపోయారు. ఫ్యాన్స్ ఫుల్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. అభిమానులే కాదు.. కో-ఓనర్ ప్రీతి జింటా, స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ కొత్త గర్ల్‌ఫ్రెండ్ ఆర్జే మహ్వాష్ కూడా సంబురాలు చేసుకున్నారు.ముంబై-పంజాబ్ పోరు సమయంలో చాహల్ గర్ల్‌ఫ్రెండ్ ఆర్జే మహ్వాష్ తెగ సందడి చేసింది. చాహల్ వికెట్ తీసిన సమయంలో ఆమె ఆనందానికి హద్దుల్లేకుండా పోయాయి. 14వ ఓవర్‌లో సూర్యకుమార్ యాదవ్ (44)ను ఔట్ చేశాడు చాహల్. అతడి బౌలింగ్‌లో నేహాల్ వధేరా పట్టిన క్యాచ్‌తో పెవిలియన్‌కు వెళ్లిపోయాడు స్కై. దీంతో స్టాండ్స్‌లో కూర్చున్న చాహల్ గర్ల్‌ఫ్రెండ్.. ఒక్కసారిగా లేచి గంతులు వేసింది. జంప్ చేస్తూ, గాల్లో పంచులు విసురుతూ, నవ్వుతూ తెగ సెలబ్రేట్ చేసుకుంది. ఆ సమయంలో ప్రీతి జింటా కూడా చాహల్‌ను ఎంకరేజ్ చేస్తూ కనిపించింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**